మన క్రాంతి

KR TV

ఇది వాస్తవ పత్రిక...






Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి-01 సంచిక -97 | శుక్రవారం 07 మార్చి 2025 | ఎడిటర్: సందేపల్లి క్రాంతికుమార్ | పేజీలు : 8 వెల:3రూ /-


# అంతదానికే ఎందుకింత మిడిసిపాటు?..

## బండి సంజయ్ పై పొన్నం ఫైర్




ఎన్నికల్లో గెలుపోటములు సహజం అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక ఫలితంపై గురువారం ఆయన స్పందించారు. ఈ విజయంతో రంజాన్ గిఫ్ట్ ఇచ్చానంటూ బండి సంజయ్ వ్యాఖ్యలు ఆయన రాజకీయ అవగాహన లేమికి నిదర్శనం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి స్థాయిలో ఉన్న బండి సంజయ్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. బీజేపీ అభ్యర్థికి చెల్లని ఓట్లంత మెజార్టీ కూడా రాలేదని అంతదానికే ఎందుకు అంత మిడిసిపాటు అని మండిపడ్డారు. ఈ ఎన్నికలో కాంగ్రెస్ ను ఓడించేందుకు బీఆర్ఎస్ , బీజేపీ పని చేశాయని ఆరోపించారు.

## మీడియాలో మహిళల రక్షణ కోసం

# నూతన పాలసీ..

## మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు




మీడియా రంగంలో మహిళలను ప్రోత్సహించాలని మంత్రి సీతక్క అన్నారు. గురువారం జూబ్లీహిల్స్‌లోని జర్నలిస్ట్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ ప్రాంగణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి సీతక్క హాజరయ్యారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. మహిళల కష్టాలు తీర్చేందుకు, శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా నాడు మహిళా దినోత్సవం ఆవిర్భవించిందని తెలిపారు. ఆర్థిక స్వేచ్ఛ కోసం మహిళలు ఇప్పటికీ పోరాడుతూనే ఉన్నారని చెప్పారు. అప్పటి నుంచి ఇప్పటికి అన్ని రంగాల్లో మహిళలు వివక్ష ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# త్వరలోనే బీజేపీకి రిటర్న్ గిఫ్ట్: శ్రీధర్ బాబు




ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ మధ్య ఫెవికాల్ బంధం బయటపడిందని మంత్రి శ్రీధర్ బాబు విమర్శించారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై గాంధీభవన్ లో ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ కలిసి పని చేశాయని బీఆర్ఎస్ బలం అంతా కూడా బీజేపీ సపోర్ట్ చేసిందన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థిని ఆ రెండు పార్టీలు కలిసి ఓడించాయన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీలు గెలిచాయి

## ప్రజాస్వామ్యం ఓడిపోయింది




కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీలు గెలిచాయి.. ప్రజాస్వామ్యం ఓడిపోయింది అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలో బీసీయేతర అభ్యర్థులను బరిలోకి దింపింది అన్నారు. పార్టీలపరంగా, సిద్ధాంత పరంగా ఓట్లు చీలాయి.. కాబట్టి పోటీలో ఉన్న బీసీ అభ్యర్థి గెలవలేదు అని పేర్కొన్నారు. ఇద్దరు అగ్రవర్ణాల అభ్యర్థులు ఉన్నప్పుడు బీసీలందరూ ఏకం కావాలన్న నినాదంతో ప్రసన్న హరికృష్ణకు చాలా ఓట్లు వచ్చాయి.. కాబట్టి చట్టసభల్లో కూడా బీసీలకు రిజర్వేషన్లు ఉండాలి అని ఆమె డిమాండ్ చేశారు.

# ప్రమాదం జరుగుతుందని తెలిసినా కాంగ్రెస్ సర్కార్ నిజాలను దాచింది..

## ఎస్ఎల్‌బీసీ ప్రమాదంపై కేటీఆర్ సీరియస్




ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ప్రమాదం జరుగుతుందని ముందే తెలిసినా కాంగ్రెస్ ప్రభుత్వం నిజాలను దాచి ఉంచిందని ఆరోపించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం జరుగుతుందని ముందే రెండు నివేదికలు హెచ్చరించినా ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. కార్మికుల ప్రాణాలను ఫణంగా పెట్టి, నిర్లక్ష్య ధోరణితో ప్రభుత్వం ముందుకు పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులు జరుగుతున్న ప్రాంతాన్ని రెడ్ జోన్‌గా ప్రకటిస్తూ గతంలో రెండు నివేదికలు ప్రభుత్వం వద్ద ఉన్నా, కేవలం కమీషన్ల కోసమే పనులను నిర్వహించిందని కేటీఆర్ అన్నారు.

# మార్చి 12 నుంచి తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు




తెలంగాణ అసెంబ్లీ సమావేశాలకు తేది ఖరారైంది. మార్చి 12 నుంచి తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు ఈ రోజు సమావేశమైన మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.

# SLBC టన్నెల్ ప్రమాదం ముందే ఊహించిందా..?




ఫిబ్రవరి 22న ప్రమాదం జరగడానికి ముందే.. అది కూలే అవకాశముందని సంకేతాలు ఉన్నాయా..? అంటే అవుననే సమాధానం వస్తోంది. ఈ ప్రమాదం జరగడానికి ఐదేళ్ల ముందే జై ప్రకాశ్ అసోసియేట్స్ లిమిటెడ్ ఒక నివేదిక అందించింది. టన్నెల్‌లో ఫాల్ట్ జోన్ ఉండే అవకాశం ఉందని హెచ్చరించింది. అంటే.. ఆ భాగం ఏ క్షణమైనా కూలిపోయే ప్రమాదముందని నివేదిక ప్రకటించింది.

జై ప్రకాశ్ అసోసియేట్స్ లిమిటెడ్ అనేది నోయిడాకు చెందిన కంపెనీ.. 2005లో ఈ కంపెనీ టన్నెల్ కాంట్రాక్ట్‌ను పొందింది. అయితే.. జనవరి 2020లో అంబర్గ్ టెక్ %ూ+% అనే సంస్థ ఒక నివేదికను సిద్ధం చేసింది. టన్నెల్ సీస్మిక్ ప్రిడిక్షన్-303 అనే పేరుతో నివేదికను అందించింది. ఆ రిపోర్టు ప్రకారం.. సొరంగం ముఖద్వారం నుంచి 13.88 కిలో మీటర్లు, 13.91 కిలోమీటర్ల మధ్య ఫాల్ట్ జోన్ ఏర్పడినట్లు తెలిపింది.

# పేద, మధ్యతరగతి విద్యార్థులకు శాపంగా మారిన ప్రభుత్వ తీరు


## హరీశ్‌రావు




స్కాలర్‌షిప్‌ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు పేద, మధ్యతరగతి విద్యార్థులకు శాపంగా మారిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. విదేశీ విద్యా పథకం కింద ఎంపికై, విదేశాలకు వెళ్లిన విద్యార్థులు స్కాలర్ షిప్ డబ్బులు రాక ఆవేదన చెందుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లయినా లేకపోవడం దుర్మార్గమన్నారు. నిధులు విడుదల చేయకుండా తాత్సారం చేస్తుండడం.. పేద, మధ్యతరగతి విద్యార్థులకు శాపంగా మారుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు

## నేటిమాట

మనం ఏమీ తెలియదనే విషయం తెలుసుకోవడంలోనే నిజమైన జ్ఞానం ఉంటుంది



- సోక్రటీస్

# కాంగ్రెస్‌కు, రేవంత్‌కు ఇది చెంప పెట్టు లాంటి తీర్పు

## : బీజేపీ విక్టరీపై కిషన్‌రెడ్డి




తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలుపుపై కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర చీఫ్ కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికలతో పాలక పక్షంపై ఉన్న ప్రజా వ్యతిరేకత బయటపడిందని, తెలంగాణ ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ రావడం ఖాయమని అన్నారాయన.

# గంజాయిపై ఉక్కుపాదం..

## హోం మంత్రి అనిత




రాష్ట్రంలో గంజాయి సాగుపై కూటమి ప్రభుత్వంలో ఉక్కుపాదం మోపామని హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. శాసన మండలిలో ఇవాళ వైసీపీ ఎమ్మెల్సీల ప్రశ్నలకు హోంమంత్రి సమాధానం ఇచ్చారు. గంజాయి కేసుల్లో వైసీపీ పాలనలో గతేడాది సుమారు 1,995 మందిని అరెస్ట్ చేయగా.. కూటమి ప్రభుత్వం ఆరు నెలల పాలనలోనే 2,513 మందిని అరెస్ట్ చేశామని వెల్లడించారు.

# ఏపీ ప్రజలకు గుడ్ న్యూస్..

## ఎక్స్‌లో మంత్రి లోకేశ్ కీలక ట్వీట్




దేశంలోనే తొలిసారిగా 'మన మిత్ర' పేరుతో కూటమి ప్రభుత్వం వాట్సప్ గవర్నెన్స్ విధానాన్ని రాష్ట్రంలో అందుబాటులోకి తీసుకొచ్చిన విషయం తెలిసిందే. అయితే ఈ సేవల్లో అద్భుతమైన ఫలితాలు వస్తున్నాయి.

## త్వరలోనే బీజేపీకి రిటర్న్ గిఫ్ట్: శ్రీధర్ బాబు

మొదటి పేజీ తరువాయి

ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించడం ద్వారా కాంగ్రెస్ పార్టీకి రంజాన్ గిఫ్ట్ ఇచ్చామని బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి శ్రీధర్ బాబు కౌంటర్ ఇచ్చారు. మేం బీజేపీకి ఎన్నో గిఫ్టులు ఇచ్చాం. బీజేపీ, బీఆర్ఎస్ కలిసీ రంజాన్ గిఫ్ట్ ఇచ్చాయా? అని ప్రశ్నించారు. త్వరలో మరో పండగ వస్తుందని అప్పుడు మేము బీజేపీకి రిటర్న్ గిఫ్ట్ ఇస్తామన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉన్నప్పుడు తెలంగాణలో గెలిచిందా? అని ప్రశ్నించారు.

**బీఆర్ఎస్ బలం ఇంతేనా?:**

తనకు పార్టీ మద్దతు ఉందని రవీందర్ సింగ్ ప్రచారం చేశారు. పరోక్షంగా రవీందర్ సింగ్ కు బీఆర్ఎస్ బలపరిస్తే మీ శక్తి ఇంతేనా? అని నిలదీశారు. రవీందర్ సింగ్‌కు వచ్చిన ఓట్లు ఆయన వ్యక్తిగతం అని బీఆర్ఎస్ ఓట్లు ఎవరికి పడ్డాయన్నారు. బలహీన వర్గాల పట్ల నిజంగా బీఆర్ఎస్ కు చిత్తశుద్ధి ఉంటే ఎందుకు బీసీ అభ్యర్థిని పోటీకి దించలేదని ప్రశ్నించారు. ఓటమిపై సమీక్షించుకుంటామని ఎక్కడ తప్పు జరిగిందో తెలుసుకుని సవరించుకుంటామన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు విశ్వసిస్తున్నారని చెప్పారు. అందువల్లే మా అభ్యర్థికి అన్ని ఓట్లు వచ్చాయని చెప్పారు. ఈ ఎన్నికలను మా పాలనకు రెఫరెండం కాదన్నారు. మేమెక్కడా ఈ మాట చెప్పలేదన్నారు. బీజేపీ గెలిచింది కాబట్టే ఈ ఎన్నిక రెఫరెండం అని మాట్లాడుతుందన్నారు. బీజేపీ గెలుపు అనైతికం అన్నారు. చెల్లని ఓట్లతో కాంగ్రెస్ పార్టీకి నష్టం జరిగిదంని ఇది దురదృష్టకరం అని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో చెల్లని ఓట్ల విషయంలో ఓటర్లకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందన్నారు.

మీ పతనానికి మొదటి అడుగు:

బీజేపీ, బీఆర్ఎస్ కలవడమనేదే వాళ్ల పార్టీ పతనానికి మొదటి అడుగు అని శ్రీధర్ బాబు అన్నారు. ఈ రెండు పార్టీల మధ్య బంధాన్ని పలపర్చుకోవడానికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో చాలా శ్రమించారని సైటైర్ వేశారు. మాకు ఎన్నికల్లో గెలవడమే ముఖ్యం అయితే మిగతా పనులను పక్కన పెట్టి స్థానిక సంస్థల ఎన్నికలకే వెళ్లేవాళ్లం కానీ కులగణన ప్రక్రియ పూర్తయ్యేకే ఎన్నికలకు పోవాలనే ఆలోచనతో ఉన్నాం కాబట్టే ఆలస్యం అయిందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నిక కులగణనకు సబంధించిన ఎన్నిక కాదన్నారు. కులగణన ఓట్ల కోసం చేయలేదన్నారు. 317జీవో సమస్యతో పాటు ఇతర సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించుకుంటూ వస్తున్నాం. పట్టభద్రులతో పాటు రాష్ట్రంలోని యువతను ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదన్నారు. పట్టభద్రులకు నైపుణ్యాన్ని పెంచాలని సీఎం దిశానిర్దేశం చేస్తున్నారన్నారు. బలహీన వర్గాలకు కోసం ప్రభుత్వం చేస్తున్న కులగణన సర్వేతో పాటు చట్టం తీసుకురావాలనే కమిట్మెంట్ తో పని చేస్తున్నామన్నారు.

## గంజాయిపై ఉక్కుపాదం.. హోం మంత్రి అనిత

మొదటి పేజీ తరువాయి

గత ప్రభుత్వంలో సీఎం ఇంటికి సమీపంలోనే గంజాయి మత్తులో ఓ వ్యక్తి యువతిపై అఘాయిత్యం చేసినా స్పందించలేదని, నిందితులను ఇంతవరకు పట్టుకోలేదని ఆరోపించారు. కూటమి ప్రభుత్వంలో గంజాయి సాగు 90 శాతం తగ్గిందన్నారు. డ్రోన్ వస్తే భయపడిపోయి జి.మాడుగుల మండలం ప్రాతపాడు గ్రామంలో గంజాయిని ధ్వంసం చేశారని తెలిపారు. 'ఈగల్' టాస్క్ ఫోర్స్ వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. గంజాయి సాగుకు అలవాటుపడిన 359 కుటుంబాలలో చైతన్యం కలిగించి ప్రత్యామ్నాయ పంటలవైపు మళ్లించేందుకు అవగాహన కలిగించినట్లు తెలిపారు. 9 నెలల పాలనలో 3 గంజాయి కేసుల్లో ఆస్తులు జప్తు చేశామన్నారు. దేశంలో మొదటి కొకైన్ కేసు ఏపీలో 2021 జగన్ పాలనలోనే నమోదైందని గుర్తు చేశారు. కడప చుట్టుపక్కల ఇంజెక్షన్ల రూపంలో మాదకద్రవ్యాలను సేవించే 120 హాట్ స్పాట్‌లను గుర్తించి నిఘా పెట్టామన్నారు. డ్రగ్ కంట్రోల్ ఇన్‌స్పెక్టర్, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్ మెంట్ సయన్వయంతో మెడికల్ షాపుల్లో దొరికే దగ్గు మందు, టాబ్లెట్ల రూపంలోని డ్రగ్స్ తీసుకునే వారికోసం డీఎడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నామని హోం మంత్రి తెలిపారు.

ఒరిస్సా, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ, చత్తీస్‌గఢ్ రాష్ట్రాలతో విశాఖలో అంతర్గత సమావేశం నిర్వహించనున్నట్లు హోం మంత్రి అనిత తెలిపారు. డ్రగ్స్, గంజాయి నిర్మూలన కోసం పాఠశాల స్థాయిలోనే అవగాహనకు చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. టీచర్లు, ప్రిన్సిపల్ల నేతృత్వంలో ఈగల్ కమిటీలు, మెగా పేరెంట్ మీటింగ్ లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. పోలీసులు, గిరిజన, వైద్య శాఖ నేతృత్వంలో ఇప్పటిదాకా 9,818 అవగాహన సదస్సులు ఇప్పటివరకూ నిర్వహించామన్నారు. గంజాయి కేసులో పట్టుబడితే కుటుంబం మొత్తానికి ప్రభుత్వ సంక్షేమం తొలగించే దిశగా సమాలోచనలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

యుద్ధంలో మరణించినా, వికలాంగులైన సైనికుల ఆధారితులకు, అవివాహితులైన సోదర, సోదరిమణులకు రాష్ట్ర ప్రభుత్వంలోని ఏదైనా శాఖలో కారుణ్యనియామకం ఇస్తామని మంత్రి వెల్లడించారు. విద్యార్హతల ఆధారంగా ఆఫీస్ సబార్డినేట్, టైపిస్ట్, జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాలిప్పించే అవకాశం ఉందన్నారు. జనవరి, 2020 నుంచి ఇప్పటివరకు కారుణ్య నియామకాల కింద వచ్చిన దరఖాస్తులు 11, ఉద్యోగాలిచ్చినవి 2, పరిశీలనలో ఉన్నవి 9 అని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 5 నెలల్లోనే సైనిక్ వెల్ఫేర్ కార్పొరేషన్ ఏర్పాటు చేశామని, కార్పొరేషన్ కోసం ప్రత్యేకంగా ఏడాదికి రూ.10 కోట్ల నిధులు కేటాయించామని హోం మంత్రి తెలిపారు.

## మార్చి 12 నుంచి తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలకు తేది ఖరారైంది. మార్చి 12 నుంచి తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు ఈ రోజు సమావేశమైన మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. అసెంబ్లీ సమావేశాలు మార్చి 27వ తేదీ వరకూ కొనసాగనున్నాయి. మరోవైపు సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన ప్రారంభమైన కేబినెట్ భేటీ సుదీర్ఘంగా కొనసాగుతోంది. ఈ కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఎస్సీ కులాల వర్గీకరణ ముసాయిదా బిల్లుకు సచివాలయంలో జరుగుతున్ కేబినెట్ ఆమోదం తెలిపింది. న్యాయ పరమైన చిక్కులు లేకుండా ముసాయిదా బిల్లుకు తుదిమెరుగులు దిద్దాలని సమావేశంలో ముఖ్య మంత్రి ఆదేశించారు. ఇందుకోసం న్యాయనిపుణుల సలహాలు తీసుకొని తుది మెరుగులు దిద్దాలని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు.

ఈ సమావేశంలో బీసీ రిజర్వేషన్లపై కూడా చర్చిస్తున్నట్లు సమాచారం. బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో 42శాతం రిజర్వేషన్లు ఇచ్చే అంశంపై చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. జస్టిస్ షమీమ్ అఖ్తర్ కమిషన్ సిఫార్సుల్లో మూడింటిని ఇప్పటికే ఆమోదించిన కేబినెట్ ఆ తర్వాత వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి చర్చించనుంది. వీటితో పాటు ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హస్తినలో ప్రధాని మోదీతో సమావేశం, ఏపీతో నీటి వివాదంపై అనుసరించాల్సిన వ్యూహం కూడా చర్చకు వచ్చే అవకాశం ఉంది

కొత్తగా 10,950 విలేజ్ లెవల్ ఆఫీసర్ పోస్టులు, కొత్త రెవెన్యూ డివిజన్లు, కొత్త మండలాలకు 217 పోస్టులు మంజూరు చేస్తూ కేబినెట్ తీర్మానం చేసింది. 10 జిల్లా కోర్టులకు 55 పోస్టుల మంజూరుకు ఆమోదం తెలిపింది. మరోవైపు రేపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం మరోసారి ఢిల్లీకి వెళ్లనున్నది. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులపై కాంగ్రెస్ హైకమాండ్‌తో చర్చించనున్నది. ఆశావహుల సంఖ్య భారీగా పెరగడంతో ఎటూ తేల్చుకోలేక పోతున్నట్లు సమాచారం. సీఎం రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహా ఎంపీలు, ఎమ్మెల్యేలు వెళ్లనున్నారు. ఏఐసీసీ నిర్ణయం మేరకు తుది నిర్ణయం తీసుకునేందుకు మంత్రి వర్గం ఆమోదం తెలిపింది.

కొత్తగా 10,950 విలేజ్ లెవల్ ఆఫీసర్ పోస్టులు, కొత్త రెవెన్యూ డివిజన్లు, కొత్త మండలాలకు 217 పోస్టులు మంజూరు చేస్తూ కేబినెట్ తీర్మానం చేసింది. 10 జిల్లా కోర్టులకు 55 పోస్టుల మంజూరుకు ఆమోదం తెలిపింది. మరోవైపు రేపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం మరోసారి ఢిల్లీకి వెళ్లనున్నది. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులపై కాంగ్రెస్ హైకమాండ్‌తో చర్చించనున్నది. ఆశావహుల సంఖ్య భారీగా పెరగడంతో ఎటూ తేల్చుకోలేక పోతున్నట్లు సమాచారం. సీఎం రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహా ఎంపీలు, ఎమ్మెల్యేలు వెళ్లనున్నారు. ఏఐసీసీ నిర్ణయం మేరకు తుది నిర్ణయం తీసుకునేందుకు మంత్రి వర్గం ఆమోదం తెలిపింది.

## ప్రమాదం జరుగుతుందని తెలిసినా కాంగ్రెస్ సర్కార్ నిజాలను దాచింది.. ఎస్ఎల్‌బీసీ ప్రమాదంపై కేటీఆర్ సీరియస్

మొదటి పేజీ తరువాయి

ఆ నివేదికలలో చెప్పిన విధంగానే రెడ్ జోన్ ప్రాంతంలోనే ప్రమాదం జరిగిందని తెలిపారు. ఎనిమిది కుటుంబాల జీవితాలు చిన్నాభిన్నమయ్యాయయని ఆవేదన వ్యక్తం చేశారు. వేల కోట్ల ప్రజాధనం వృథా అయిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మొత్తం కేబినెట్ ఈ ప్రమాదానికి బాధ్యత వహించాలని పేర్కొన్నారు. ఈ రెండు నివేదికల అంశంపై స్పష్టతను ఇవ్వాలని.. హైకోర్టు న్యాయమూర్తి ఆధ్వర్యంలో దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు.

ప్రాణాలు కోల్పోయిన ఎనిమిది మంది కుటుంబాలతో పాటు రాష్ట్ర ప్రజల తరఫున ఈ అంశంపై పూర్తి వివరాలు విడుదల చేయాలని కేటీఆర్ అడిగారు. ఈ ప్రమాదానికి బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**రేవంత్ ఎక్కడ అడుగుపెడితే అక్కడ కాంగ్రెస్ భస్మమే.. ఇందులో మర్మమేంటో.. కేటీఆర్ సెటైర్లు**

కరీంనగర్ – నిజామాబాద్ – మెదక్ – ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ విమర్శలు గుప్పించారు. సీఎం రేవంత్ రెడ్డి ఎక్కడ బాధ్యత తీసుకుంటే అక్కడ బీజేపీ గెలుస్తుందని అన్నారు. రేవంత్ ఎక్కడ అడుగుపెడితే అక్కడ కాంగ్రెస్ భస్మమే అని ఆరోపించారు.

లోక్‌సభ ఎన్నికల సమయంలో మహబూబ్‌నగర్, మల్కాజిగిరి బాధ్యత తీసుకుంటే.. ఆయా స్థానాల్లో బీజేపీ గెలిచిందని గుర్తుచేశారు. హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచార బాధ్యత తీసుకుంటే అక్కడ కూడా బీజేపీనే గెలిచిందని అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు స్టార్ క్యాంపెయినర్‌గా వెళ్తే అక్కడ కూడా బీజేపీనే గెలిచిందని పేర్కొన్నారు. కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఎప్పుడూ లేనివిధంగా ముఖ్యమంత్రి హోదాలో క్యాంపెయిన్ చేశారని చెప్పారు. కానీ అనూహ్యంగా అక్కడ కూడా బీజేపీ అభ్యర్థినే విజయం సాధించారని.. ఇందులో మర్మం ఏమిటో అని సందేహం వ్యక్తం చేశారు. ఈ మర్మం "భడే భాయ్ – ఈ చోటే భాయ్" కే తెలియాలని అన్నారు.

## మీడియాలో మహిళల రక్షణ కోసం నూతన పాలసీ.. మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి

**మీడియాలో మహిళలపై ఉన్న వివక్షత పోవాలి**

వివక్షతను రూపుమాపేందుకు మన ఆలోచించే విధానాల్లో మార్పు రావాలని అన్నారు. ప్రతి ఇంట్లో ఆడవారి పట్ల గౌరవం ఇచ్చే విధంగా పిల్లలకు నేర్పించాలని, పాఠశాలల్లో గురువులు అదే విధంగా బోధించాలని సూచించారు. మహిళ పట్ల దురభి ప్రాయంతో వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మీడియాలో మహిళలపై ఉన్న వివక్షత పోవాలని, రిపోర్టింగ్ వెళ్ళినప్పుడు కొన్ని సార్లు ఇబ్బందులకు గురవుతారని అన్నారు. మహిళా జర్నలిస్టుల వృత్తి ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని, ప్రజలకు న్యాయం జరిగే విధంగా జర్నలిస్టులు పనిచేయాలని సూచించారు. ఉమెన్ ఓరియెంటెడ్ స్టోరీస్ స్ఫూర్తిదాయక స్టోరీస్ అందించాలన్నారు. మహిళల పట్ల విలువలతో కూడిన అంశాలను ప్రజలకు తెలియజేయాలన్నారు.

**జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యలు పరిష్కరిస్తాం**

ప్రతి ఉద్యమం వెనుక జర్నలిస్టుల పాత్ర ఉందని కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో మీడియాది కీలక పాత్ర అని తెలిపారు. మీడియాలో పని చేసే వాళ్ళకి ఉద్యోగ భద్రత ఉండాలని అభిప్రాయపడ్డారు. మీ సలహాలు సూచనలకు అనుగుణంగా మీడియలో పనిచేసే మహిళల రక్షణ కోసం నూతన పాలసీని రూపొందిస్తామని కీలక వ్యాఖ్యలు చేశారు. నిజాన్ని నిర్భయంగా బయట పెట్టేందుకు మా ప్రభుత్వం మీకు రక్షణగా నిలుస్తుంది.. అని తెలిపారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కాంగ్రెస్ ప్రభుత్వాలే ఇచ్చాయని, మీ ఇండ్ల స్థలాల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## అంతదానికే ఎందుకింత మిడిసిపాటు?..

మొదటి పేజీ తరువాయి

### బండి సంజయ్ పై పొన్నం ఫైర్

కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న ఉమ్మడి జిల్లాల నుంచి ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగితే అభ్యర్థులను పెట్టకుండా బీజేపీతో కుమ్మక్కయ్యారని ఈ రెండు పార్టీల మైత్రి బంధాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారన్నారు. కేటీఆర్, కేసీఆర్, హరీష్ ఎటు ఓటు వేశారో చెప్పాలని డిమాండ్ చేశారు.

**ఓటమి ఎలాంటి ప్రభావం చూపదు:**

తమ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్సీ ఎన్నికల్లో తక్కువ తేడాతో ఓటమి పాలయ్యారని పొన్నం అన్నారు. ఓటమిపై సమీక్షించుకుంటామని.. ఈ ఓటమి భవిష్యత్ పై ఎలాంటి ప్రభావం చూపించదని తెలిపారు. దమ్ముంటే బీజేపీ నేతలు కేంద్రం నుంచి వచ్చే నిధులు, పనులు తీసుకురావాలన్నారు. రామగుండం నుంచి హైదరాబాద్ వరకు ఎయిట్ లైన్ రహదారి నిర్మాణం చేపట్టాలన్నారు. హైదరాబాద్ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి గతంలో టూరిజం ఆర్కియాలజీ మినిస్టర్ గా ఉండి హైదరాబాద్ కు చేసిందేంటని ప్రశ్నించారు. రాష్ట్రంపై బీజేపీ ఇప్పటికే వివక్ష చూపుతూనే ఉందని తెలంగాణకు సంబంధించిన ప్రాజెక్టుల విషయంలో బీజేపీ ఎంపీలు ఎందుకు కృషి చేయడం లేదన్నారు.

## ట్రంప్ అమెరికా అధ్యక్షుడు అయ్యాక భారతీయులకు రక్షణ లేదు..



ట్రంప్ అమెరికా అధ్యక్షుడు అయ్యాక భారతీయులకు రక్షణ లేదని సీపీఐ నేషనల్ సెక్రటరీ నారాయణ అన్నారు. అమెరికాలో తాజా పరిస్థితిపై ఆయన మీడియాతో మాట్లాడారు. "మోడీ వివిధ దేశాల అధినేతలతో సమావేశాలకే పరిమితం అవుతున్నారు.. ప్రపంచంలో అత్యంత శక్తి వంతమైన దేశం గా ఉన్న అమెరికా బెదిరింపులకు దిగడం సరికాదు.. ఇతర దేశాల సంపదను కొల్ల గొట్టేందుకు అమెరికా ప్రయత్నం చేస్తుంది.. ఎలాన్ మాస్క్ తో డిబేట్ సందర్భంగా విధి రౌడీ లాగ ట్రంప్ ప్రవర్తన ఉంది.. ప్రపంచ వ్యాప్తంగా ట్రంప్ కు వస్తున్నా వ్యతిరేతను భారత్ తరుపున మోడీ ఉపయోగించుకోవాలి.. లేదంటే వంద కోట్ల భారతియుల ప్రయోజనాలను అమెరికా కు తాకట్లు పెట్టినట్లు అవుతుంది.. ప్రపంచ పెట్టుబడి దారులంతా ఏకం అయ్యే ప్రమాదం ఉంది.. దీనిమీద చంద్రబాబు నాయుడు సమాధానం చెప్పి.. మోడీతో ట్రంప్ కు చెప్పించే బాధ్యత చంద్రబాబు తీసుకోవాలి.." అని నారాయణ వ్యాఖ్యానించారు.

అమెరికాలో అక్రమంగా ఉంటున్న భారతీయులను అక్కడి ప్రభుత్వం వెనక్కి పంపిస్తోంది. ఇప్పటికే మిలిటరీ విమానంలో వందలాది మంది భారతీయులకు తిరిగి పంపించింది. ఈ అంశంపై ఇప్పటికే ప్రతిపక్షాలు కేంద్ర ప్రభుత్వంపై మండిపడుతున్నాయి. భారత విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ.. ఈ అంశంపై స్పందించారు. అక్రమ మార్గాల ద్వారా దేశంలోకి ప్రవేశించిన వారిని తొలుత అమెరికా తిప్పి పంపిందన్నారు. వారంతా అమెరికా భద్రతకు ముప్పుగా పరిణమించారని అక్కడి ప్రభుత్వం భావిస్తోందని చెప్పారు.

## పేద, మధ్యతరగతి విద్యార్థులకు శాపంగా మారిన ప్రభుత్వ తీరు: హరీశ్‌రావు

మొదటి పేజీ తరువాయి

ఇదే విషయమై డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే, విద్యార్థులు ఇబ్బంది పడుతున్న విషయం ప్రభుత్వం దృష్టికి రాలేదని, స్కాలర్‌షిప్‌ల బకాయిల విడుదలకు మార్చి వరకు సమయం ఉందని మంత్రి సీతక్క సమాధానం ఇచ్చారని గుర్తుచేశారు. ఆ మాట చెప్పి మూడు నెలలు పూర్తి కావస్తుందని, ఇప్పటివరకు మూడు రూపాయల బకాయిలు కూడా చెల్లించిన దాఖలు లేవని వెల్లడించారు.

రేవంత్ సర్కారుకు బడా కాంట్రాక్టర్లకు బిల్లులు విడుదల చేయడంపై ఉన్న ధ్యాస, పేద విద్యార్థుల చదువులకు బకాయిలు చెల్లించడంపై లేదని మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సహా అగ్రవర్ణ పేద విద్యార్థులు విదేశాలకు వెళ్లి, ఉన్నత చదువులు చదవాలనే లక్ష్యంతో కేసీఆర్ ప్రారంభించిన విదేశీ విద్య పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నీరుగారుస్తున్నదని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు ఒక్క విద్యార్థిని కూడా ఈ పథకం కింద ఎంపిక చేయలేదన్నారు. ఏడాదిన్నరగా ప్రక్రియ దరఖాస్తుల దశలోనే నిలిచిపోయిందని చెప్పారు. కొందరు దరఖాస్తుదారులు ఇప్పటికే అప్పులు చేసి విదేశీ విద్యకు వెళ్లగా, మరికొందరు ఆర్థిక పరిస్థితులు అనుకూలించక పథకంలో ఎంపిక అవుతామేమో అనే ఆశతో ఇక్కడే ఉండి ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం మొద్దునిద్రను వీడి తక్షణమే స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలని, విదేశీ విద్య పథకం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తిచేసి పేదలకు విదేశాల్లో చదివే అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్‌కు, రేవంత్‌కు ఇది చెంప పెట్టులాంటి తీర్పు: బీజేపీ విక్టరీపై కిషన్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు సాధారణ విషయమేమీ కాదు. ఇది బీజేపీ సాధించిన సమిష్టి విజయం. తెలంగాణలో పాలకులు మారినా.. మార్పు రాలేదు. గత పార్లమెంట్ ఎన్నికల్లో 37 శాతం మంది బీజేపీని ఆదరించారు. ఇప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో మేధావులు, విద్యావంతులు బీజేపీకి అండగా నిలిచారు. కాంగ్రెస్‌కు, రేవంత్‌కు చెంప పెట్టులాంటి తీర్పు ఇచ్చారు. రేవంత్‌ను ఎవరూ పట్టించుకోవడం లేదు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజా వ్యతిరేకత అర్థమైంది. తెలంగాణ ప్రజలు బీజేపీ ప్రత్యామ్నాయంగా చూస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ రావడం పక్కా" అని అన్నారాయన.ఇక పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపొందిన అంజిరెడ్డి సాక్షితో మాట్లాడుతూ.. ఈ విజయం బీజేపీ కార్యకర్తలందరిదని అన్నారు. కిషన్ రెడ్డి, సంజయ్ తో పాటు, అందరి సహకారంతో ఈ విజయం సాధించాం. మేము ఊహించినట్టే విజయం దక్కింది. మండలిలో ఉద్యోగుల సమస్యలపై గళం విప్పుతా" అని అన్నారు.

## ఏపీ ప్రజలకు గుడ్ న్యూస్.. ఎక్స్‌లో మంత్రి లోకేశ్ కీలక ట్వీట్

దేశంలోనే తొలిసారిగా 'మన మిత్ర' పేరుతో కూటమి ప్రభుత్వం వాట్సప్ గవర్నెన్స్ విధానాన్ని రాష్ట్రంలో అందుబాటులోకి తీసుకొచ్చిన విషయం తెలిసిందే. అయితే ఈ సేవల్లో అద్భుతమైన ఫలితాలు వస్తున్నాయి. తొలి దశలో వాట్సప్ ద్వారా 161 పౌరసేవలను ప్రభుత్వం మరింత సులభతరం చేసింది. ప్రజా వినతులు స్వీకరించడంతో పాటు వారికి అవసరమైన సమాచారాన్ని కూడా 9552300009 ద్వారా అందిస్తోంది. దేవాదాయ, ఇందనం, ఏపీఎస్ ఆర్టీసీ, రెవెన్యూ మున్సిపల్ తదితర శాఖల్లో వాట్సప్ ద్వారా సేవలు కొనసాగిస్తోంది. ఓబీసీ, ఈడబ్ల్యూఎస్, ఆదాయ, నో ఎర్నింగ్ ఇలా వివిధ శాఖలకు సంబంధించిన చాలా సర్టిఫికెట్లను కూడా వాట్సప్ ద్వారా అందిస్తోంది. విద్యుత్ బిల్లులు, ఆస్తి పన్నులు, ట్రేడ్ లైసెన్సులు, రెవెన్యూ శాఖకు సంబంధించిన ల్యాండ్ రికార్డులు, ఏపీఎస్ ఆర్టీసీ టికెట్ బుకింగ్, క్యాన్సిలేషన్, జర్నీ రిమైండర్, ట్రాకింగ్ సర్వీసు, సర్వీసు రిఫండ్, ఫీడ్ బ్యాక్ తదితర సేవలను కూడా కొనసాగిస్తోంది.

ఇక వాట్సప్ నెంబర్‌కు మెసేజ్ చేస్తే వెంటనే ఒక లింక్ పంపుతోంది. అందులో పేరు, ఫోన్ నెంబర్, చిరునామా తదితరలు పొందుపరిచి, వారి వినతిని టైప్ చేస్తే ఒక రిఫరెన్స్ నంబర్ వస్తోంది. దాని ఆధారంగా తమ వినతి పరిష్కారం ఎంత వరకూ వచ్చింది..?. ఎవరి వద్ద ఉంది అనేది పౌరులు తెలుసుకునేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. ఏ సమస్యనైనా వాట్సప్ ద్వారా ప్రభుత్వానికి వివరించొచ్చు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అర్హతలు, ఆయా పథకాల ద్వారా కలిగే లబ్ధిని కూడా ఈ విధానంలో తెలుసుకోవచ్చు. పర్యాటక ప్రదేశాల సమాచారం, టికెట్లు, వసతి సహా అన్ని వాట్సప్ ద్వారా బుక్ చేసుకునేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది.

అయితే ఈ సేవలు అద్భుతమైన ఫలితాలు ఇస్తున్నాయి. ప్రజలు విపరీతంగా వాట్సప్ గవర్నెన్స్ విధానాన్ని వినియోగించుకుంటున్నారు. దీంతో మరో 39 సేవలను తాజాగా అందుబాటులోకి తీసుకొచ్చారు. మొత్తం 200 సేవలను వాట్సప్ గవర్నెన్స్ ద్వారా పరిష్కారం చూపుతున్నారు. ఈ మేరకు మంత్రి నారా లోకేశ్ హర్షం చేశారు. వాట్సాప్ గవర్నెన్స్ అద్భుతమైన మైలురాయిని దాటిందని ఎక్స్‌లో ట్వీట్ చేశారు. వాట్సాప్‌గవర్నెన్స్ ద్వారా అందుబాటులోకి 200 సేవలు వచ్చాయని తెలిపారు. ప్రజలకు మరింత పారదర్శకంగా పాలన అందిస్తామని చెప్పారు. 'మనమిత్రా' వాట్సాప్ నెంబర్ 95523 00009 అంటూ మంత్రి నారా లోకేశ్ ట్వీట్ చేశారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీలు గెలిచాయి.. ప్రజాస్వామ్యం ఓడిపోయింది

ఇక, బీసీ రిజర్వేషన్లు ఉంటే ఆ స్థానంలో కచ్చితంగా అన్ని పార్టీలు బీసీకే టికెట్ ఇచ్చేవి.. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే బీసీ రిజర్వేషన్లపై మూడు బిల్లులు పెట్టాలి డిమాండ్ చేశారు కవిత.ఇక, విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్ల పెంపునకు వేర్వేరు బిల్లులను ప్రభుత్వం ప్రవేశ పెట్టాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. విద్య, ఉద్యోగ రంగాల్లో బీసీలకు రిజర్వేషన్ కేంద్ర– రాష్ట్ర ఉమ్మడి జాబితాలో ఉంటుంది.. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల అంశం కేవలం రాష్ట్రం పరిధిలో ఉంటుందన్నారు. పట్టణ– స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించడానికి కేసీఆర్ రాష్ట్రస్థాయిలోనే చట్టం తెచ్చి సాధ్యం చేశారని ఆమె తెలిపారు. రాష్ట్రస్థాయిలో చట్టం ద్వారా స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెంచే అవకాశం ఉంది.. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అందుకు విరుద్ధంగా అడుగులు వేస్తోందని చెప్పుకొచ్చింది. మూడు ఒకే బిల్లులో పెట్టి స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లను పెంచకుండా కుట్ర చేస్తుంది.. మూడు అంశాలను ఒకే బిల్లులో పెడితే న్యాయవివాదం తలెత్తుతుంది.. జనాభాలో 50 శాతానికి పైగా ఉన్న బీసీలకు సంబంధించిన అంశం కాబట్టి ప్రభుత్వం ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకోవాలని కల్వకుంట్ల కవిత వెల్లడించారు.

## తెలంగాణ ప్రభుత్వానికి ఎదురు దెబ్బ.. భూసేకరణపై స్టే




తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టులో భారీ షాక్ తగిలింది. హకీంపేట భూసేకరణ నోటిఫికేషన్‌పై స్టే విధిస్తూ.. తక్షణమే భూసేకరణ ఆపేయాలని గురువారం ఆదేశాలు జారీ చేసింది.వికారాబాద్ జిల్లా దుండిగల్ మండలం హకీంపేట పరిధిలో 8 ఎకరాల భూసేకరణకు ప్రభుత్వం సిద్ధమైంది. అయితే చట్ట ప్రకారం పరిహారం చెల్లించకుండా.. బలవంతంగా భూసేకరణ చేపడుతున్నారంటూ బాధితులు న్యాయ పోరాటానికి దిగారు. హకీంపేటకు చెందిన శివకుమార్ బాధితుల తరఫున పిటిషన్ వేయగా.. అడ్వొకేట్ బీఎస్ ప్రసాద్ వాదనలు వినిపించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ జే శ్రీనివాసరావు ధర్మాసనం.. భూసేకరణపై స్టే విధిస్తూ గురువారం ఆదేశాలు జారీ చేశారు. కౌంటర్? దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ.. తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది ధర్మాసనం.

# న్యాయం కోసం రైతుల పాదయాత్ర ..

- నష్టపరిహారం చెల్లించాలని రైతుల డిమాండ్..
- బహుళజాతి విదేశీ జన్యు మార్పిడి విత్తన కంపెనీలను నిషేధించాలి..
- పక్ష వాతం వచ్చిన రైతులకు ఆర్థిక సహాయం అందించాలి..
- కంపెనీ మేనేజర్లతో మీటింగ్ పెట్టాలి..
- నవనిర్మాణ సేన అధ్యక్షులు కొర్సా నరసింహమూర్తి , మద్దతుగా పుణెం. సాయి ఆధ్వర్యంలో



క్రాంతి దినపత్రిక // ( మార్చి 06 ) : బహుళజాతి విదేశీ మొక్కజొన్న వ్యవసాయం చేసిన రైతులు దిగుబడులు రాక తీవ్రంగా నష్టపోయారని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. గత పదిహేను రోజులుగా మొక్కజొన్న రైతులు ఆందోళన చేస్తూ ఉంటే కంపెనీ ఆర్గనైజర్లు, ప్రభుత్వం స్పందించక పోవడం తో రైతులు గురువారం యోగితనగర్ నుండి పాదయాత్ర గా బయలు దేరి వెంకటాపురం చేరుకున్నారు. ఆదివాసీ నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో జరిగిన ఈ పాద యాత్ర ప్రధాన రహదారి మీదుగా సాగింది. వెంకటాపురం తహసీల్దార్ కార్యాలయానికి చేరుకొని డిప్యూటీ తహసీల్దార్ మహేందర్ కి పలు డిమాండ్స్ కూడిన వినతిపత్రం అందించారు. సింజెంట, హై టెక్, మాన్సెంట, సీపీ వంటి విత్తన కంపెనీలను అడ్డుపెట్టుకొని రైతులను మోసం చేస్తున్నారని రైతులు ఆరోపించారు. అధికార ప్రతిపక్ష పార్టీలను అడ్డుపెట్టుకొని బాండ్ వ్యవసాయం పేరుతో దారుణంగా మోసం చేస్తున్నారని రైతులు మండిపడ్డారు. కంపెనీ ఇచ్చిన ధర రైతులకు గిట్టుబాటు కావడం లేదన్నారు. ఎకరానికి లక్షా ఇరవై ఐదు వేల రూపాయలు పెట్టుబడి అయిందని రైతులు డిప్యూటీ తహసీల్దార్ ముందు వాపోయారు. ఎకరానికి లక్షా యాభై వేల రూపాయలు నష్టపరిహారం, టన్నుకు అరవై వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. మొక్కజొన్న పంటలో పనిచేసిన కూలీలు, రైతులు పక్షవాతం వచ్చి మంచం పట్టినారని వాళ్లకు కూడా నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. కొంతమంది తెలియక పొట్టలు తింటే ఒళ్ళు నొప్పులు, వాపులు రావడం జరుగుతోందని, చొప్పటిని ఏడు దూడలు చిరుతపల్లి లో చనిపోయినట్టు తెలిపారు. ప్రజలు తీవ్ర భయాందోళన చెందుతున్నారని అన్నారు. ఈ పాదయాత్రకు గొండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కొర్స నర్సింహా మూర్తి రైతుల పక్షాన పోరాటం చేయడం అభినదనీయం అన్నారు. సమస్య పరిస్కారం కాకపోతే త్వరలోనే జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని హెచ్చరించారు. రైతులకు న్యాయం చేయాలన్నారు. నాయకులు, జి ఎస్పీ జిల్లా కార్యనిర్వాహన అధ్యక్షులు పూనెం ప్రతాప్,కుంజ మహేష్, మొడెం నాగరాజు, కంతి వెంకట్, వాజేడు వెంకటాపురం మండలాల రైతులు పాల్గొన్నారు..

# నల్ల రవి కుటుంబానికి ఆర్థిక సహాయం



మోత్కూర్ 06మార్చ్ ( క్రాంతి న్యూస్) మోత్కూరు మున్సిపాలిటీలో క్యాన్సర్ వ్యాధితో మృతి చెందిన నల్ల రవి కుటుంబానికి శ్రీ రామలింగేశ్వర ట్రాక్టర్ యూనియన్ సభ్యులు తమ వంతుగా ఆర్థిక సహాయం అందించారు. యూనియన్ సభ్యులు కలిసి రూ.33,600 సేకరించి, మృతుని కుటుంబానికి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రతినిధులు మాట్లాడుతూ, కష్టకాలంలో కుటుంబానికి అండగా నిలబడటమే మానవత్వం అనిపించుకుంటుందని అన్నారు. రవి కుటుంబం ఇప్పుడు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. మా వంతుగా వారికి కొంత సహాయం అందించగలగడం మాకు ఆనందంగా ఉంది," అని తెలిపారు. నల్ల రవి కొంతకాలంగా క్యాన్సర్‌తో పోరాడుతూ వైద్యం పొందుతూ, ఇటీవల మరణించారు. నల్ల రవి కుటుంబం ఇంకా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటుంది. స్థానికులు, సంఘాలు ముందుకు వచ్చి, మరింత సహాయం చేయాలని యూనియన్ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# సిపిఎం సీనియర్ నాయకులు అల్లి శ్రీనివాస్ రెడ్డి మృతి..

మహబూబాబాద్ టౌన్,06 మార్చి (క్రాంతి న్యూస్ ): సిపిఎం సీనియర్ నాయకులు, మహబూబాబాద్ టూ టౌన్ కార్యదర్శి, జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ అల్లి శ్రీనివాస్ రెడ్డి గురువారం మధ్యాహ్నం 3 గంటలకు యశోద హాస్పిటల్ లో తుది శ్వాస విడిచారు. వారి మృతి పట్ల సిపిఎం జిల్లా కమిటీ సంతాపం ప్రకటిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ తెలిపారు.

శ్రీనివాస్ రెడ్డి గత రెండున్నర మాసాలుగా బ్రెన్ స్ట్రోక్ వచ్చి కిమ్స్ మరియు యశోద హాస్పిటల్ లో వైద్యం పొందుతున్నారని తెలిపారు. కామ్రేడ్ శ్రీనివాసరెడ్డి విద్యార్థి దశ నుంచే వామపక్ష విద్యార్థి ఉద్యమంలోనూ తదనంతరం సిపిఎం పార్టీలో అనేక సంవత్సరాలుగా క్రమశిక్షణ గల కార్యకర్తగా తనకిచ్చిన బాధ్యతల్ని నిర్వర్తిస్తూ పార్టీ ఎదుగుదల కోసం పనిచేశారని, కామ్రేడ్ శ్రీనివాస్ రెడ్డి మరణ వార్త సిపిఎం పార్టీ శ్రేణులను దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. కామ్రేడ్ శ్రీనివాస్ రెడ్డి మరణం సిపిఎం పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు మహబూబాబాద్ లోని వారి స్వగృహం నుండి అంతిమ యాత్ర జరుగుతుందని పార్టీ శ్రేణులు తరలి రావాలని కోరారు.

శ్రీనివాస్ రెడ్డి మృతికి సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్నపు సోమయ్య, గునిగంటి రాజన్న, ఆకుల రాజు, కుంట ఉపేందర్, పార్టీ పట్టణ కార్యదర్శి బాణోత్ సీతారాం నాయక్ సంతాపం ప్రకటించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



# ఎమ్మెల్యే గారి పై అనుచిత వాక్యాలు మానుకోవాలి

## - పేలపూడి వెంకటేశ్వర్లు పాక్స్ చైర్మన్



మోత్కూర్ 06 మార్చ్ (క్రాంతి న్యూస్ )తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెలు పై చిల్లర, మల్లర మాటలు మాట్లాడిన వారికి తగిన బుద్ధి చెప్పవలసి వస్తాది.గత బి ఆర్ ఎస్ పాలనలో వీరంతా వసూల్ బ్యాచ్ , ఈ వసూల్ బ్యాచ్ ఒక దళిత ఎమ్మెల్యే ను విమర్శించే స్థాయి మీదా, ఎమ్మెల్యే నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ, ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ, తుంగతుర్తి నియోజవర్గాన్ని అభిరుద్ది పథంలో ముందు వరుసలో ఉంచుతున్న జన నాయకునిపై నోరు ఉంది కదా అని ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే తస్మాత్ జాగర్త అని హెచ్చరించినరు.గత పది సంవత్సరాలలో మీరు చేసిన అభిరుద్ది ఏమి లేదు, ఇసుక, భూ కబ్జాలు తప్ప మీరు జనాలకు చేసింది ఏమిలేకనే మొన్న జరిగిన ఎలక్షన్ లో సొల్లు సొల్లు కాదు పొల్లు పొల్లు గా ఓడిపోతిరి ఇంకా మాట్లాడానికి మీ మతి భ్రమించి సొల్లు సొల్లు మాట్లాడుతున్నారు. మీ పాలనలో బూనాది కానీ కాల్వను మరిచిపోతే, ఎమ్మెల్యే సామెలు గారు వచ్చిన 15 నెలల కాలంలోనే రూ. 267 కోట్ల రూపాయలు మంజూరు చేసిన ఘనత మన ఎమ్మెల్యే మందుల సామెలు గారిది.మీరు మాజీ ఎమ్మెల్యే గారిని కలిపివ్వడం కోసం రైతుల దగ్గర డబ్బులు తీసుకున్న మాట నిజం కదా... రాజకీయం లో అవినీతి ఆగడలు చేసి, నేడు నిజాయితీ పాలన అందిస్తున్న నాయకుని పై మీ విమర్శంచే స్థాయి ఉందా...రా అంబెడ్కర్ చౌరస్తా వద్దకు చర్చకు మేము సిద్ధాం, మీరు సిద్ధమా... సమావేశంలో పాల్గొన్న మాజీ మున్సిపాలిటీ చైర్మన్ గుర్రం కవిత లక్ష్మి నర్సింహా రెడ్డి గారు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్, మండల పార్టీ యూత్ ఉపాధ్యక్షులు సుంకిశాల అనిల్, మండల నాయకులు బద్దం నాగార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# SLBC టన్నెల్ ప్రమాదం ముందే ఊహించిందా..?

మొదటి పేజీ తరువాయి

అదే ప్రాంతంలో రాయి కూడా బలంగా లేదని.. అది వాటర్ బేరింగ్ జోన్ అనే విషయాన్ని సైతం హైలైట్ చేసి నివేదికను అందించింది. అయితే.. ఈ నివేదికలోని అంశాలను ధృవీకరించిన జై ప్రకాశ్ అసోసియేట్స్ లిమిటెడ్, అంబర్గ్ సంస్థ ప్రతినిధులు.. దీనిపై మాట్లాడేందుకు మాత్రం నిరాకరించారు. పక్కా సైంటిఫిక్ పద్ధతిలోనే ఈ రిపోర్టును అంబర్గ్ టెక్ %ూ+% సంస్థ రూపొందించినట్లు తెలుస్తోంది. సీస్మిక్ వేవ్స్‌ను రాతిలోకి పంపించి.. దాని పటిష్టతను రికార్డు చేసినట్లు నివేదికలో పేర్కొంది. అది ఎప్పుడైనా కూలిపోవచ్చని తెలిపింది. అంబర్గ్ కంపెనీ చెప్పిన తరహాలోనే టన్నెల్‌లో ఘటన జరిగినట్లు తెలుస్తోంది. ఫిబ్రవరిలో జరిగిన ప్రమాదం నుంచి బయటపడిన కూలీలు తెలిపిన వివరాల ప్రకారం.. అంబర్గ్ సంస్థ చెప్పిన ప్రాంతంలోనే ప్రమాదం జరిగినట్లు అర్థమవుతోంది. ఫాల్ట్ జోన్ చుట్టూ పైకప్పు మూడు మీటర్లు కుంగిపోయిందని సహాయక చర్యల్లో పాల్గొన్న ఒక ఉన్నతాధికారి సైతం వెల్లడించారు. టన్నెల్‌లోకి నీరు వస్తూ ఉండటం వల్ల సహాయక చర్యలను అప్పుడప్పుడు నిలిపివేయాల్సి వచ్చిందని తెలిపారు. టన్నెల్‌లో 13.5 కిలోమీటర్ల వద్ద సహాయక చర్యలు కొనసాగుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. అటు.. టన్నెల్ డెడ్ ఎండ్‌లో బోరింగ్ మిషన్ చిక్కుకుపోయిందని తెలిపిన అధికారి.. వర్కర్స్ జాడ మాత్రం ఇంకా తెలియలేదని చెప్పారు.

అయితే.. ఈ నివేదికను 2020లో జైప్రకాష్ అసోసియేట్స్ లిమిటెడ్‌కు సమర్పించినా.. రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన నీటిపారుదల శాఖతో పంచుకున్నారో లేదో తెలియదన్నారు ఓ సీనియర్ అధికారి. ఈ రిపోర్టును పరిశీలించినట్లు తనకు కూడా గుర్తులేదని %వాాదీజ% ప్రాజెక్టులో పనిచేసిన నీటిపారుదల శాఖకు చెందిన ఒక ఉన్నతాధికారి చెప్పారు. అటు.. భూమిపై మార్పుల గురించి స్పందించిన ఓ భూ విజ్ఞాన శాస్త్రవేత్త.. నాలుగేళ్లలో నేల, రాళ్ల పరిస్థితి అలాగే ఉంటుంది కానీ.. నీటి ఊట పెరిగే అవకాశం మాత్రం ఉంటుందని స్పష్టం చేశారు.

ఇదే కాకుండా.. టన్నెల్‌పై 2020లోనే మరో అధ్యయనం కూడా బయటకు వచ్చింది. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా మాజీ డైరెక్టర్ జనరల్ మందపల్లి రాజు, జైప్రకాష్ అసోసియేట్‌కు చెందిన జియోలాజిస్ట్ రితురాజ్ దేశ్‌ముఖ్ చేసిన పరిశోధనా ప్రకారం.. సొరంగం పనుల కోసం ఎంచుకున్న ప్రాంతమే సరైనది కాదని తెలుస్తోంది. టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాలో టన్నెల్ పనులు చేపటినట్లు నివేదిక వెల్లడించింది. డ్రిల్లింగ్ కానీ.. డ్రిఫ్ట్‌ల తవ్వకానికి అనుమతులు లేవని తెలిపింది. టన్నెల్ చేపట్టిన మిగితా ప్రాంతంలో కనీసం భౌతిక పరీక్షలు చేయడానికి కూడా అనుకూలంగా లేనట్లు స్పష్టం చేసింది. ఫలితంగా ఎలాంటి ధృడత్వ పరీక్షలు లేకుండా.. జియోటెక్నికల్ డేటా అందుబాటులో లేకుండానే టన్నెల్ పనులు చేపట్టినట్లు సమాచారం. జస్ట్.. శ్రీశైలం ఎడమగట్టు విద్యుత్ కేంద్రం టన్నెల్‌లో అందుబాటులో ఉన్న డేటాతో పాటు.. ఎక్స్‌పీరియన్స్ ద్వారా రిమోట్ సెన్సింగ్ పద్ధతులను ఉపయోగించి సొరంగం తవ్వడం ప్రారంభించారని తెలిపింది.

ఈ టన్నెల్ ప్రమాదంలో రాబిన్స్ టన్నెల్ బోరింగ్ మెషిన్స్ తయారీ కంపెనీకి చెందిన సన్నీ సింగ్, గురుప్రీత్ సింగ్, జైప్రకాష్ అసోసియేట్స్ లిమిటెడ్‌కు చెందిన మనోజ్ కుమార్, శ్రీనివాస్, సందీప్ సాహు, సంతోష్ సాహు, అనుజ్ సాహు, జగత్ ఖేస్ చిక్కుకున్నట్లు సమాచారం.

# రామవరం లో మోరె భాస్కర్ రావు స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష శిబిరం

భద్రాద్రి కొత్తగూడెం,06 మార్చి (క్రాంతి న్యూస్ ): మోరె భాస్కర్ రావు స్వచ్చందా సేవ సంవస్థ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష శిబిరం శుక్రవారం సాధన గ్రౌండ్ వద్ద నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలియ చేశారు. శరత్ మాక్సివిజన్ కంటి ఆసుపత్రి ఖమ్మం వారు ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహిస్తున్నారు అని,ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు

వినయోగించుకోగలని , అన్ని ప్రైవేట్ ఆరోగ్య బీమా పాలసీ , ఆరోగ్యశ్రీ, సింగరేణి, టీఎస్ ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ పెన్షనర్లు, ఆరోగ్య భద్రత పోలీసు శాఖ, నగదు రహిత క్యాటరాక్ట్ ఆపరేషన్‌కు అర్హులు అని తెలియ చేశారు. అలాగే ఈ క్యాంపు కి వచ్చిన వారందరికి వారి కుటుంబ సభ్యుల కోరకు రూ 2000 విలువ గల ఉచిత ఫ్యామిలీ కూపన్ ఇవ్వబడును అని, ఉదయం 9:00 నుండి ప్రారంభం అవుతుంది అని ఉచిత అపాయింట్‌మెంట్ కోసం క్యాంపు కోఆర్డినేటర్..దేవేందర్ కండె 9133622252, 7287845001 ,9493972629,9440446463 నెంబర్లను సంప్రదించ వలసిందిగా తెలియ చేశారు

# కుంభం శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన -పేలపూడి వెంకటేశ్వర్లు



మోత్కూర్ 06మార్చ్ (క్రాంతి న్యూస్ )యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపల్ పరిధిలోని నల్లగొండ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు రైతు సేవ సహకార సంఘం, అధ్యక్షులు, పేలుపూడి వెంకటేశ్వర్లు, కుంభ శ్రీనివాస్ రెడ్డి జిల్లా సహకార బ్యాంకు అధ్యక్షులని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది, ఈ సందర్భంగా వారు కొత్త పంట రుణాలకు మార్చి 2025 నెలలో అప్పులు ఇచ్చుటకు సంఘమునకు అలాట్మెంట్ కోరడం జరిగింది, మరియు గత పది నెలల క్రితం మార్టిగేజ్ లోన్స్ పెండింగ్ ఫైల్స్ కు సంబంధించిన అప్పులు మంజూరు చేయుటకు కుంభం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధ్యక్షులని కోరడంతో వారు సానుకూలంగా స్పందించి ప్రాముఖ్యత వ్యక్తం చేయడం జరిగింది. అని అన్నారు

# బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపు పై విజయోత్సవ సంబరాలు



మోత్కూర్ 06మార్చ్(క్రాంతి న్యూస్ )యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపల్ పరిధిలోని బిజెపి ఆధ్వర్యంలో, కరీంనగర్, మెదక్,నిజామాబాద్, ఆదిలాబాద్, ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ, పట్ట భద్రులఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులు గెలిచిన సందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో బాణసంచ కాల్చి మిఠాయిలు పంచి విజయోత్సవ సంబరాలు నిర్వహించుకోవడం జరిగినది, ఈ సందర్భంగా మోత్కూర్ పట్టణ అధ్యక్షులు చాడ మంజుల, సీనియర్ నాయకులు, కొనతం నాగార్జున రెడ్డి, శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ, చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ఉపాధ్యాయులు మేధావులు పట్ట భద్రులుభారతీయ జనతా పార్టీకి అవకాశం ఇవ్వడం జరిగినది, రాబోయే రోజుల్లో తెలంగాణలో కాషాయ జెండా ఎగరేస్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షులు, పోచం సోమయ్య, పట్టణ నాయకులు, చేకూరి మల్లేశం, కందుకూరి ప్రకాష్, మోత్కూర్ బ్రహ్మాచారి, లింగాల శ్యాంసుందర్ రెడ్డి, జినుకల దశరథ, మధు సోమేశ్వరి పొలకం శివ ఏషాబోయిన రమణ తీగల శ్రీధర్ గౌడ్ తదితరులు, పాల్గొన్నారు,

# ఉప్పు నూతుల రామ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం

శివంపేట్,06 మార్చి (క్రాంతి న్యూస్ ):శివంపేట్ మండలం గుండ్లపల్లి గ్రామం కు చెందిన ఉప్పు నూతుల రామ గౌడ్ అకస్మాత్తుగా మరణించడం జరిగింది ఈ విషయం గ్రామస్తులు ద్వారా తెలుసుకున్న ప్రజల ఆపద్బాంధవుడు శివంపేట్ మండల్ పాక్స్ చైర్మన్ చింతల వెంకటరామ్ రెడ్డి అన్నగారు వారి కుటుంబానికి తన సొంత నిధులతో 5000 లు ఆర్థిక సహాయం తన చేయడం జరిగింది

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు షఫీయోద్దీన్ , గొర్రె సత్య నారాయణ రెడ్డి , ఎలకంటి వినోద్ ఉప్పు నూతులు దత్తు గౌడ్,తదితరులు పాల్గొనడం జరిగింది

# కష్టపడి పని చేద్దాం గులాబీ జెండా ఎగరేద్దాం...

## తెలంగాణ ప్రజలంతా మళ్లీ కేసీఆర్ కావాలంటున్నారు...
## హామీల అమలుపై ప్రజల గొంతుక అవుదాం...



హుజురాబాద్,06 మార్చి (క్రాంతి న్యూస్ ):నాయకులను, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా.... ఇల్లంతకుంట మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి... రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అందరం కష్టపడి పనిచేసి హుజరాబాద్ నియోజకవర్గంలో టిఆర్ఎస్ జండా మరోసారి ఎగరవేయాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు... బుధవారం హుజరాబాద్ కేసి క్యాంపు లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇల్లంతకుంట మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల హామీలు నెరవేర్చడంలో పూర్తిస్థాయిలో విఫలమయ్యారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడవకముందే ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని అన్నారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలపై ప్రభుత్వాన్ని ఎప్పటికప్పుడు నిలదీయాలని, హామీలన్నీ



నెరవేర్చే వరకు కాంగ్రెస్ నాయకులను ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తెలంగాణకు కెసిఆర్ అవసరం ఉందని ప్రజలు భావిస్తున్నారని అన్నారు. మరోసారి కెసిఆర్ ముఖ్యమంత్రి కావాలని ప్రజలంతా ముక్తకంఠంతో కోరుకుంటున్నారని అన్నారు. ప్రజల్లో బీఆర్ఎస్ పార్టీకి ఆదరణ పూర్తిస్థాయిలో ఉందని ఆయన అన్నారు. ఆరు గ్యారంటీల అమలు కోసం ప్రజల గొంతుకలం కావాలని అన్నారు. అతి త్వరలోనే సర్పంచ్ ఎన్నికలతో పాటు మున్సిపాలిటీ, ఎంపిటిసి, జడ్పిటిసి, ఎన్నికలు జరగనున్నాయని కష్టపడి పనిచేసిన వారికి తప్పక గుర్తింపు ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలపై నిలదీస్తున్న బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులపై కేసులు పెడుతున్నారని, ప్రజా ప్రతినిధులను అక్రమంగా అరెస్టు చేసినప్పుడు నియోజకవర్గ మొత్తం ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకులకు కార్యకర్తకు ఎల్లవేళలా అండగా ఉంటానని, వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. మార్చి 10వ తేదీ వరకు అన్ని గ్రామాల్లో వివిధ కమిటీలు వేయాలని అన్నారు. ఎమ్మెల్యేగా తనకు అండగా నిలబడి గెలిపించిన వారందరినీ గెలిపించుకునే బాధ్యత తనదేనని అన్నారు. తనకు ఓట్లు వేసి గెలిపించిన నియోజకవర్గ ప్రజలందరికీ కృతజ్ఞత తెలిపేందుకు ఏప్రిల్ నెలలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేస్తానని అన్నారు... వేరువేరుగా జరిగిన ఈ క

సమావేశాల్లోమాజీ జడ్పి చైర్మన్ విజయ గణపతి మాజీ ఎంపీపీ వెంకటేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ రామస్వామి, సీనియర్ నాయకులు చుక్కా రంజిత్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కొమురెల్లి, ఇల్లంతకుంట మండలంలోని ఇల్లంతకుంట, శ్రీరాములపల్లి, కనగర్తి, లక్ష్మాజిపల్లి, మల్యాల, వాగోడ్డురామనపల్లి, సిరిసేడు, పాతర్లపల్లి, భోగంపాడు, మర్రివానిపల్లి , గడ్డివానిపల్లి, టేకుర్తి , చిన్న కోమటిపల్లి, రాచపల్లి, మల్లన్న పల్లి, వంతడుపుల బూజునూర్, సీతంపేట గ్రామాలకు సంబంధించిన మాజీ గ్రామ సర్పంచులు నాయకులతోపాటు కార్యకర్తల పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

# పోలీసు అధికారులు సిబ్బంది ఆయుధాలపై పరిజ్ఞానం పెంచుకోవాలి జిల్లా ఎస్పీ :రావుల గిరిధర్

## జిల్లాలో ఉన్న పోలీసు అధికారులకు, సిబ్బందికి వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్



వనపర్తి,06 మార్చి (క్రాంతి న్యూస్):వనపర్తి జిల్లా పరిధిలోని పోలీసు అధికారులు సిబ్బంది తమ విధుల్లో వినియోగిస్తున్న ఆయుధాల పనితీరుపై పరిజ్ఞానం పెంపొందించుకోవాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు.గురువారం రోజు ఉదయం జిల్లా పోలీసు అధికారులు సిబ్బందికి జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం ఎర్రవల్లి 10వ పట్టాలియన్ ఫైరింగ్ రేంజ్ లో ఈ ఏడాది ఫైరింగ్ ప్రాక్టీసు 3 రోజులు నిర్వహించారు. ఈ ఫైరింగ్ ప్రాక్టీసులో పోలీసులు వారి విధుల్లో వినియోగించే ఆయుధాలతో ఫైరింగ్ ప్రాక్టీసులో చేయించారు. ఒక్కొక్కరికి పది రౌండ్లు చేసే అవకాశం కల్పించారు.ఈ కార్యక్రమంలో స్వయంగా పాల్గొని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ వనపర్తి జిల్లా సాయిదలాల అదనపు ఎస్పీ జిల్లా పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి ఫైరింగ్ చేసి ఆయుధ నైపుణ్యాన్ని పరీక్షించుకున్నారు. జిల్లా ఎస్పీ ఫైరింగ్ ప్రాక్టీసులో ఉత్తమ ప్రతిభ కనబర్చారు.అదేవిధంగా ఫైరింగ్ లో ప్రతిభను కనబర్చిన పోలీసు అధికారులు,సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లాలోని పోలీసు అధికారులు, సిబ్బంది, విధినిర్వహణలో వినియోగించే ఆయుధాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆయుధాలను క్రమం తప్పకుండా శుభ్రపరచుకోవాలని ఆదేశించారు. సమయం దొరికినప్పుడు సిబ్బంది, అధికారులు వ్యాయామం చేయడం అనేది చాలా ముఖ్యం అని, మంచి శక్తి సామర్థ్యాలతో ఎలాంటి అనారోగ్యానికి గురికాకుండా విదులు నిర్వహించాలి. చెడు అలవాట్లకు లోనుకాకూడదు అన్నారు. పోలీసులు మంచిజీవన విధానాన్ని అవలంబించాలన్నారు. క్రమశిక్షణతో డ్యూటీలను నిర్వర్తించాలని జిల్లాకి , తెలంగాణ పోలిస్ శాఖకి మంచిపేరు తీసుకురావాలన్నారు. ఏదైనా వ్యక్తి గత సమస్యలు ఉన్న, డ్యూటీల వద్ద సమస్య ఉన్న, ఆరోగ్య సమస్య ఉన్న ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావలన్నారు.



చెడువ్యసనాలకు,చెడు స్నేహాలకు అలవాటుపడి, విధులలో నిర్లక్ష్యం వహించినట్లైతే, పోలీస్ శాఖ ప్రతిష్టకి భంగం కలిగించే విధంగా ప్రవర్తించరాదని. రెగ్యులర్ గా హెల్త్ చెక్ అప్స్ చేయించుకోవాలన్నారు. వ్యాయామాన్ని నిత్య జీవితంలోనూ భాగం చేసుకోవాలని ఎస్పీ సూచించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా సాయుధ దళ అదనపు ఎస్పీ, వీరా రెడ్డి, వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వర రావు,డిసిఆర్బి ఎస్పీ,ఉమామహేశ్వరరావు, సైబర్ క్రైమ్ డిఎస్పి, రత్నం, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, వనపర్తి సీఐ, కృష్ణ, కొత్తకోట సిఐ, రాంబాబు,ఆత్మకూర్ సిఐ, శివకుమార్, రిజర్వు సబ్ ఇన్స్పెక్టర్లు, వినోద్, ఎండి, మగ్దం భారీ జిల్లాలోని ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ మాండలిక భాషలో భూమనార్య శతకము....పుస్తకావిష్కరణ....



హనుమకొండ,06 మార్చి (క్రాంతి న్యూస్ ):కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగు విభాగంలో మదగాని విజయలక్ష్మి రచించిన భూమనార్య శతకం పుస్తక ఆవిష్కరణ సభకు తెలుగు శాఖ అధ్యక్షులు డా. మామిడి లింగయ్య అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కె.యు. ఉపకులపతి ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి భూమనార్య శతకం పుస్తకం ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం ఈ పుస్తకాన్ని పూర్వ ఉపకులపతి తెలుగు విశ్వవిద్యాలయం ఆచార్య అనుమాండ్ల భూమయ్య కి అంకితం ఇచ్చిన పుస్తక రచయిత్రి మదగాని విజయలక్ష్మి ని అభినందించారు. వారు మాట్లాడుతూ తెలంగాణ మాండలికం ప్రధానంగా పల్లెటూర్లలోని వాడుక భాష, సహజమైన వ్యవహారిక భాషతో ఈ భూమనార్య శతకం భవిష్యత్తులో ఈ పుస్తకం 10వ తరగతిలోపు పాఠ్యపుస్తకంగా తీసుకోదగ్గ నాణ్యత గల పుస్తకమని వారు తెలియజేశారు... పుస్తక స్వీకర్త తెలుగు విశ్వ విద్యాలయం పూర్వ ఉపకులపతి ఆచార్య అనుమాండ్ల భూమయ్య మాట్లాడుతూ భూమనార్య మాట బుద్ధి మాట మకుటంతో శ్రీమతి మదగాని విజయలక్ష్మి రాసిన భూమనార్య శతకం ఒక విశేషమైందని , ఆధ్యాత్మిక సామాజిక చిత్రణ గలదని శతకం రాసిన విజయలక్ష్మి ని అభినందించడం జరిగింది. ఆత్మీయ అతిథిగా కేయూ పాలక మండలి సభ్యులు డాక్టర్ చిర్ర రాజు గౌడ్ మాట్లాడుతూ.. ఈ పుస్తకంలో మొత్తం 108 పద్యాలలో తెలంగాణ భాష యాసలో నిక్షిప్తమై ఉన్నది. భాషా పరిశోధకులకు అమూల్యమైనదని వారు తెలియజేశారు. ప్రముఖ కవి గిరిజా మనోహర్ రావు గారు మాట్లాడుతూ నిర్జీవమై పోతున్న పల్లె పదాలను పట్టుకొని భూమనార్య శతకంలో పొందుపరిచినారని, ఎంతో విలువైన పదాలను భద్రపరచవలసి ఉందని తెలిపారు... ఈ కార్యక్రమంలో డాక్టర్. సంఘాల కోమల, డాక్టర్ స్వామి నాయక్, బేరి దేవేందర్, అభిరామ్, వేణు, ఎర్ర రాజు , ప్రసాద్ నిత్యానందం, విద్యార్థినీ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు...



# ఎమ్మెల్సీ ఫలితాలే బిజెపి ఆదరణకు నిదర్శనం వచ్చేది బిజెపి ప్రభుత్వం

## మోరే రవీందర్ రెడ్డి



మొగుళ్లపల్లి,06 మార్చి (క్రాంతి న్యూస్ ): భారతీయ జనతా పార్టీ మొగులపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు మోరే వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో రెండు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం సాధించినందుకు గాను మొగుళ్ళపల్లి మండలం శాఖ ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా బిజెపి భూపాలపల్లి నియోజకవర్గ కన్వీనర్ మోరే రవీందర్ రెడ్డి మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి అధికారంలోకి ఖాయమని అందుకు నిదర్శనం ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలే నిదర్శనం అన్నారు 420 హామీలతో అధికారంలోకి వచ్చినటువంటి కాంగ్రెస్ పార్టీ ఆరు గారెంటులతో హామీలు ఇచ్చి తుంగలో తొక్కినటువంటి కాంగ్రెస్ పార్టీని ఎమ్మెల్సీ ఎన్నికల్లో బొంద పెట్టడం జరిగిందన్నారు రానున్న స్థానిక సంస్థల్లో కూడా కాంగ్రెస్ పార్టీ కనుమరుగు కావడం ఖాయమని స్థానిక సంస్థల్లో బిజెపికి మెజార్టీ స్థానాలు కైవసం చేసుకోవడం ఖాయమని అన్నారుఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కుమ్మరసారయ్య దళిత మోర్చా జిల్లామాజీ అధ్యక్షులు బండారు రవీందర్ అంక్సుపురం మాజీ సర్పంచి ఇటు కాల రాజేశ్వరరావు జిల్లా నాయకులు పోతుగంటి సాయిలు మండల నాయకులు బండారి శ్రీనివాస్ అరికాంతపు కృష్ణారెడ్డి రాసబిక్షపతి పుట్ట రవి బండారి తిరుపతి సామల తిరుపతిరెడ్డి బోయిన కుమార్ స్వామి పొడి శెట్టి రవి శ్రీరామ్ నరహరి జులుమల తిరుపతి ముక్క రవీందర్ తదితరులు పాల్గొన్నారు



## వికారాబాద్ కృష్ణ రైల్వే లైన్ పనులు ప్రారంభించండని, ముదిరాజ్ ల సంఘం రాష్ట్ర నాయకులు కూర వెంకటయ్య డిమాండ్.

వికారాబాద్ ,06 మార్చి (క్రాంతి న్యూస్ ):వికారాబాద్ జిల్లా కంటెస్టెంట్ క్యాండెట్ పార్లమెంట్ సభ్యుడు స్వతంత్ర అభ్యర్థి కూర వెంకటయ్య ముదిరాజు మాట్లాడుతూ వికారాబాద్ కృష్ణా రైల్వే లైన్ ను త్వరగా పనులు ప్రారంభించాలన్నారు. కొడంగల్ ప్రజల ఎన్నో సంవత్సరాల చిరకాల కోరిక నెరవేరాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించిన ఇంకా పనులు ఎందుకు చేయడం లేదని అన్నారు. త్వరగా పనులు పూర్తిచేసి కొడంగల్ ప్రజల కళ నెరవేర్చాలన్నారు.

# వీ కే ఓ సి ప్రైవేటీకరణ ప్రయత్నాలను వ్యతిరేకించండి

**4వ రోజుకి చేరిన గుర్తింపు సంఘం పోరాటం**
**సెక్యూరిటీ, సివిల్ డిపార్టుమెంటు లలో ఆందోళన**

భద్రాద్రి కొత్తగూడెం ,06 మార్చి ( క్రాంతి న్యూస్ ):కొత్తగూడెం ఏరియా పరిధిలోని సివిల్ డిపార్టుమెంటు లో వీ కే ఓ సి ప్రైవేటీకరణ ప్రయత్నాలను వ్యతిరేకిస్తూ ఆందోళన చేసి సివిల్ ఏజిఏం రామకృష్ణ కు మెమొరాండం అందజేశారు. కొత్తగూడెం ఏరియా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆఫీస్ బేరర్ సందెబోయినా శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం లో పాల్గొన్న గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి కామ్రేడ్ వట్టికొండ మల్లికార్జున్ రావు మాట్లాడుతూ వీ కే ఓ సి నీ ప్రైవేటుపరం చేసే ప్రయత్నాలను చూస్తూ ఊరుకోబోమని అగ్రిమెంట్ ప్రకారం కచ్చితంగా సింగరేణి సంస్థ నే బొగ్గు తీసి సంస్థకి కార్మికులకి న్యాయం చేయాలన్నారు.ఇప్పటికే కొత్త మైన్ లు రాక సింగరేణి సంస్థ పరిస్థితులు నానాటికీ దిగజారిపోతోంది అని చేతికి వచ్చిన వీ కే ఓ సి నీ సైతం ప్రైవేటు వారికి అప్పగిస్తే పరిస్థితి ఏమిటని ఆవేదన వ్యక్తం చేశారు. యెట్టి పరిస్థితుల్లో ప్రైవేటీకరణ ను అడ్డుకునీ సంస్థను రక్షించుకునేందుకు పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కామ్రేడ్ వీరాస్వామి, అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి కామ్రేడ్ గట్టయ్య, ఏరియా స్టోర్ పిట్ కార్యదర్శి శ్రీనివాస్,సివిల్ అసిస్టెంట్ పిట్ కార్యదర్శి అప్పారావు, సివిల్ ఉద్యోగులు పాల్గొన్నారు.



# టూ టౌన్ పరిధిలో విస్తృతంగా వాహనాల తనిఖీలు

**నెంబర్ ప్లేట్ లేకుండా వాహనలు నడిపితే క్రిమినల్ కేసులు**
**టూ టౌన్ సీఐ రమేష్ కుమార్**

భద్రాద్రి కొత్తగూడెం ,06 మార్చి (క్రాంతి న్యూస్ ):వాహనాలకు నంబరు ప్లేట్లు లేకుండా. అడ్డుగా స్టిక్కర్స్ వేసి వాహనదారులు తమ వాహనాలు నడిపితే సీజ్ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని. కొత్తగూడెం టూ టౌన్ సీఐ రమేష్ కుమార్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, డీఎస్పీ అబ్దుల్ రహమాన్ ఆదేశాల మేరకు గురువారం రామవరం ప్రధాన కూడళ్ల వద్ద సీఐ సిబ్బందితో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు తమ వాహనాలకు ముందు, వెనక తప్పని సరిగా నెంబర్ ప్లేట్లు అమర్చుకోవాలన్నారు. నంబర్ ప్లేట్స్ లేకుండా వాహనాలు నడపడం, స్టిక్కర్స్ వేయడం, వంచడం, ట్రిపుల్ రైడింగ్, సౌండ్ పొల్యూషన్ చేయడం చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. అలాంటి వాహనాలను గుర్తించి సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించడం జరుగుతుందని హెచ్చరించారు. నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, లేకపోతే జరిమానాలు తప్పవన్నారు. ప్రతినిత్యం వాహనాల తనిఖీతోపాటు బ్రీత్ అనలైజర్ ద్వారా డ్రంక్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష పడుతుందన్నారు. ఈ తనిఖీలలో ఎస్సై లు, ఎ ఎస్ ఐ లు , హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుల్ లు, సిబ్బంది పాల్గొన్నారు..





# ఇంటర్ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ కే, నారాయణ రెడ్డి ఐపీఎస్.







వికారాబాద్,06 మార్చి (క్రాంతి న్యూస్ ):జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, ఐపీఎస్ గురువారం వికారాబాద్ పట్టణం లోని పలు పరీక్షా కేంద్రాలను స్వయంగా సందర్శించి భద్రతా చర్యలను సమీక్షించారు.

## నేడు తాండూర్ లో రైతు సదస్సు మరియు కిసాన్ మేళ, రైతులు అధిక సంఖ్యలో హాజరు అవ్వాలి, ప్రధాన శాస్త్రవేత్త మరియు అధిపతి డాక్టర్ సుధారాణి.

వికారాబాద్ ,06 మార్చి (క్రాంతి న్యూస్ ):ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ పరిశోధనా స్థానం, ఏరువాక కేంద్రం, తాండూర్ వారి ఆధ్వర్యంలో సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కాటన్ రీసెర్చ్, నాగపూర్ వారి ప్రత్యేక ప్రాజెక్టులో భాగంగా వ్యవసాయ పరిశోధనా స్థానం, ఏరువాక కేంద్రం, తాండూర్ లో అధిక సాంద్రత పత్తి సాగుపై మరియు వివిధ పంటల సాగుపై అనేక విషయాలను రైతులకు క్లుప్తంగా వివరించడానికి శుక్రవారం అనగా 07.03.2025 తేదిన వ్యవసాయ పరిశోధన స్థానం పరిధిలో రైతు సదస్సు మరియు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ పరిశోధన స్థానం తాండూర్ ప్రధాన శాస్త్రవేత్త మరియు అధిపతి డాక్టర్ సుధారాణి తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,జిల్లాలోని చాలా గ్రామాల్లో రైతులు పంటలు పండిస్తున్న విధివిధానాలు తెలియక సరైన క్రమంలో పంటలు పండించ లేక దిగుబడి తగ్గి రైతులు నష్టపోతున్నారు. ఈ సదస్సులో పంటల నిర్వహణపై రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు డాక్టర్ యాకాద్రి,సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కాటన్ రీసెర్చ్, నాగపూర్ డైరెక్టర్ డా. వై.జి ప్రసాద్, ప్రధాన శాస్త్రవేత్త గుల్జార్ భాను, మరియు వ్యవసాయ పరిశోధనా స్థానం, తాండూర్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సుధాకర్ హాజరై ప్రత్తి పంట లో వివిధ సమస్యల గురించి చర్చిస్తారు. అదేవిధంగా వరి, కంది, కుసుమ, మొక్కజొన్న, వేరుశనగ తదితర పంటలపై శాస్త్రవేత్తలు రైతులకు సలహాలు అందజేస్తారు. కాబట్టి ఈ రైతు సదస్సుకు జిల్లాలోని అన్ని మండలాలకు సంబంధించిన రైతులు తప్పకుండా అధిక సంఖ్యలో హాజరు కాగలరని వ్యవసాయ పరిశోధనా స్థానం, ప్రధాన శాస్త్రవేత్త మరియు అధిపతి డాక్టర్ సుధారాణి మరియు ఏరువాక కేంద్రం, కోఆర్డినేటర్ లక్ష్మన్ లు సంయుక్తంగా తెలిపారు.

స్థలం: తాండూరు వ్యవసాయ పరిశోధన స్థానం

# టీచర్ ఎమ్మెల్సీగా అంజి రెడ్డి ఘనవిజయం సంబరాలలో తిర్యాని మండల బిజెపి నాయకులు





తిర్యాని,06 మార్చి (క్రాంతి న్యూస్ ): బీజేపీ గెలుపు పై బిజెపి తిర్యాణి మండల నాయకులు సంబరాలు చేసుకున్నారు తెలంగాణ లో రానున్నది బీజేపీ ప్రభుత్వమే అని బీజేపీ నాయకులు సీనియర్ నాయకులు ex మండల అధ్యక్షులు పులి వెంకటేష్, సార్ రమేష్ మడవి సీతారాం లు హర్షం వ్యక్తం చేశారు గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థి అంజి రెడ్డి ఘన విజయం కాంగ్రెస్ పార్టీకి చెంపపెట్టు లాంటిదని బిజెపి మండల అధ్యక్షుడు సారా రమేష్ గౌడ్,బిజెపి సీనియర్ నాయకులు, మాజీ మండల అధ్యక్షులు పులి వెంకటేష్, మడవి సీతారాం లు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో పాత్రికేయులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఉమ్మడి కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ నియోజకవర్గాల ఉపాధ్యాయ మరియు ఎమ్మెల్సీల ఎన్నికల్లో బిజెపి మద్దతు తెలిపిన అభ్యర్థి మల్క కొమురయ్య, మరియు అంజి రెడ్డి గారి విజయం అందరి విజయమని, ఈ విజయానికి కారణమైన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. మొదటి ప్రాధాన్యత ఓట్లతోనే గెలవడం అంత సులభం కాదని స్పష్టం చేశారు. తెలంగాణ వ్యాప్తంగా బిజెపికి ప్రజల్లో ఆదరణ పెరుగుతోందని, వచ్చే స్థానిక ఎన్నికల్లో సైతం బిజెపి పార్టీ విజయం సాధిస్తుందన్నారు. గ్రామాల అభివృద్ధి ఒక్క బిజెపితోనే సాధ్యమని, ఈ పార్టీ అందరికీ రక్షణ కవచంలా ఉంటుందని తెలిపారు. గత 16 నెలల కాలంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసింది ఏమీ లేదని, గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం లేదని, గ్రూపు రాజకీయాలు చేస్తూ ఆధిపత్య పోరు కోసం పాటుపడుతోందని విమర్శించారు. ఇచ్చిన హామీలను పక్కనపెట్టి అస్తవ్యస్త పాలనను కొనసాగిస్తుందని ఆరోపించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సైతం బిజెపి పార్టీ అభ్యర్థి అంజిరెడ్డి విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. అంతకుముందు ఉపాధ్యాయ మరియు గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి పార్టీ ఘన విజయం సాధించిన నేపథ్యంలో కుమ్రం భీం చౌక్ లో బానిసంచ పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీసీ మోర్చ మండల అధ్యక్షులు రంగు అరుణ్ కుమార్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి ఆత్రం గోపాల్, తొంగల తిరుపతి మంగా రాజేష్, జెడ సంతోష్,గాయంగి తిరుపతి, బారిక్ రావ్,భాస్కర్, st మోర్చజిల్లా నాయకులు కనాక హన్మంతు రావు, బిజెపి యువ మోర్చ మండల అధ్యక్షుడు వల్క శ్రీధర్, గెడం సుభాష్ బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపి ధన బలంతో గెలిచింది

**-కాంగ్రెస్ అభ్యర్థుల ఆలస్యం, అనైక్యతే కొంప ముంచింది**
**-సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం**




ఉమ్మడి కరీంనగర్, అదిలాబాద్ నిజాంబాద్, మెదక్ పట్ట బద్రుల ఎన్నికల్లో , మరియు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ధన బలంతో గెలిచిందని, అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఉపాధ్యాయ ఎన్నికల్లో ఉపాధ్యాయ ఎన్నికల్లో ఓటుకు 5000 రూపాయలచొప్పున, పట్టభద్రుల ఎన్నికల్లో మూడు వేల రూపాయల చొప్పున పంచి దొడ్డి దారిన గెలిచిందని సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఎంపిక చేయడంలో ప్రస్తుతం ప్రకటించిందని,7 గురు మంత్రులు, 24 మందిఎమ్మెల్యేలు, ఉండి కూడా ఐక్యంగా పనిచేయకపోవడం, గ్రూపు రాజకీయాలు చేసి తాను చదువుకున్న గోతిలో ఆమె పడిందని ఎద్దేవా చేశారు.వామపక్షాల మద్దతుతో ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి గెలుపుకు తీవ్రంగా ప్రయత్నం చేశాడని, గెలుపు అంచల దాక వెళ్లి కాంగ్రెస్ ఓట్లు చీలడం, కరీంనగర్ పట్టణానికి చెందిన వివిధ సామాజిక వర్గాలకు చెందిన మరో ముగ్గురు కీలక నేతలు పోటీ చేయడం మూలంగా, బిఆర్ఎస్ పార్టీ ప్రసన్న హరికృష్ణకు ఓట్లు బదలాయించడం,కాంగ్రెస్ లోని ఒక హరికృష్ణకు సహకరించడం మూలంగా ఓట్లు చీలిపోయి ఓటమిపాలు అయ్యారని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి విద్యావేత్తగా, విద్యాసంస్థల అధిపతిగా పలువురికి సుపరిచితుడు అయినప్పటికీ కాంగ్రెస్ లోని నాయకత్వం ఐక్యంగా పనిచేయకపోవడం మూలంగానే ఓటమి చెందారని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ గ్రూపు రాజకీయాలు మానివేసి మతోన్మాద బిజెపి బలపడకుండా ఐక్యంగా పనిచేయాలని బిజెపి గెలవడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని దాన్ని అడ్డుకట్ట వేయడానికి అభ్యుదయవాదులు వామపక్ష వాదులు లౌకిక పార్టీలు ఏకమై బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు

# థైరాయిడ్‌తో బాధపడుతున్నారా..

# మెటబాలిజం మెరుగుపరిచే చిట్కాలు!

హెల్త్ న్యూస్,06 మార్చి (క్రాంతి న్యూస్ ): మన శరీరంలో ఉన్న గ్రంథుల్లో థైరాయిడ్ గ్రంథి కూడా ఒకటి. ఇది గొంతు మీద సీతాకోక చిలుక ఆకారంలో ఉంటుంది. ఇది అనేక విధులను నిర్వహిస్తుంది. శరీర మెటబాలిజంను, ఉష్ణోగ్రతను క్రమబద్ధీకరిస్తుంది. థైరాయిడ్ పనితీరులో అసమతుల్యతలు ఉంటే తద్వారా శరీరం మొత్తంపై ప్రభావం పడుతుంది. మన శరీర మెటబాలిజం, నిర్మాణం, శక్తి స్థాయిలకు అవసరం అయిన అనేక క్రియలను థైరాయిడ్ నిర్వహిస్తుంది. ఈ క్రమంలోనే శరీరంలో థైరాయిడ్ గ్రంథి పనితీరు కొందరికి మందగిస్తుంది. దీంతో థైరాయిడ్ వచ్చిందని అంటారు. శరీరంలో ఐయోడిన్ స్థాయిలు తగ్గితే థైరాయిడ్ సమస్య వస్తుంది. అందుకనే అయోడిన్ ఉన్న ఉప్పును తీసుకోవాలని వైద్యులు చెబుతుంటారు. అయితే పలు రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల థైరాయిడ్ పనితీరు మెరుగు పడుతుంది.



**పప్పు దినుసులు, బీన్స్..**

పప్పు దినుసులు, బీన్స్‌ను తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలి. వీటిల్లో అయోడిన్ సమృద్ధిగా ఉంటుంది. ఇది థైరాయిడ్ పనితీరును మెరుగు పరుస్తుంది. వీటిని రోజువారి ఆహారంలో సలాడ్స్ లేదా సూప్స్‌లో తీసుకోవచ్చు. దీంతో ఆరోగ్యంగా ఉంటారు. అలాగే మీరు తినే ఆహారంలో అయోడైజ్డ్ ఉప్పు ఉండేలా చూసుకోవాలి. ప్రస్తుతం చాలా వరకు కంపెనీలు అయోడైజ్డ్ ఉప్పును తయారు చేస్తున్నాయి. ఉప్పులో కచ్చితంగా అయోడిన్‌ను కలపాలని ఎప్పటి నుంచో ప్రభుత్వం ఆదేశాలు అమలులో ఉన్నాయి. కనుక అన్ని కంపెనీలు అయోడైజ్డ్ సాల్ట్‌ను మాత్రమే తయారు చేస్తున్నాయి. కాబట్టి మీరు వాడుతున్న ఉప్పు అయోడైజ్డ్ సాల్ట్ అవునా, కాదా.. అన్న విషయాన్ని నిర్ధారించుకుని వాడాలి. అయోడిన్ ఉన్న ఉప్పు వాడితే ఈ పోషక పదార్థ లోపం రాకుండా చూసుకోవచ్చు.

**పాలు, పాల ఉత్పత్తులు..**

పాలు, పాల ఉత్పత్తుల్లోనూ అయోడిన్ అధికంగా ఉంటుంది. ముఖ్యంగా చీజ్, పెరుగు, పాలలలో అయోడిన్ ఉంటుంది. వీటిని ఆహారంలో భాగం చేసుకుంటే శరీరానికి కావల్సినంత అయోడిన్ లభిస్తుంది. ఇది థైరాయిడ్ గ్రంథి పనితీరును మెరుగు పరుస్తుంది. దీంతో అనేక జీవక్రియలు సాఫీగా నిర్వహించబడతాయి. కోడిగుడ్లలోనూ అయోడిన్ అధికంగానే ఉంటుంది. కోడిగుడ్లలో అయోడిన్‌తోపాటు జింక్, సెలీనియం కూడా అధికంగానే ఉంటాయి. ఇవి థైరాయిడ్ పనితీరును మెరుగు పరుస్తాయి. కోడిగుడ్లను మీరు రోజూ ఉడకబెట్టి తింటే ఎంతో మేలు జరుగుతుంది.

**చేపలు..**

చేపల్లో అనేక పోషక పదార్థాలు ఉంటాయి. వీటిలో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లతోపాటు అయోడిన్ కూడా అధిక మొత్తంలో ఉంటుంది. దీని వల్ల థైరాయిడ్ పనితీరు మెరుగు పడుతుంది. జీవక్రియలు సరిగ్గా నిర్వహించబడతాయి. బెర్రీ పండ్లను ఆహారంలో భాగం చేసుకుంటున్నా కూడా థైరాయిడ్ సమస్య రాకుండా చూసుకోవచ్చు. స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీలు, రాస్ప్ బెర్రీలు ఇందుకు అద్భుతంగా పనిచేస్తాయి. ఈ బెర్రీ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. ఇలా పలు రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల థైరాయిడ్ పనితీరు మెరుగవుతుంది. జీవక్రియల వేగం పెరుగుతుంది. థైరాయిడ్ వల్ల వచ్చే అనేక సమస్యలను తగ్గించుకోవచ్చు.

# వేసవిలో పుదీనా రసం బోలెడన్ని ప్రయోజనాలు



హెల్త్ న్యూస్,06 మార్చి (క్రాంతి న్యూస్ ):పుదీనా నీరు లేదా పుదీనా ఆకు కషాయం తాగుతుంటే శరీరం చల్లబడుతుంది. పుదీనా నీరు ఒక సాధారణ, రిఫ్రెష్ పానీయం. వేసవిలో పుదీనా నీటిని తాగడం వల్ల శరీరానికి మేలు కలుగుతుంది.పుదీనా జీర్ణక్రియకు సహాయపడుతుంది, జీవక్రియను మెరుగుపరుస్తుంది. పుదీనా ఆకు కషాయంలో చక్కెర వుండదు, చాలా తక్కువ కేలరీలు ఉంటాయి.పావు కప్పు తాజా పుదీనా ఆకులతో చేసిన పుదీనా ఆకు కషాయంలో 12 కేలరీలుంటాయి. పుదీనా నీరు తాగుతుంటే మీజిల్స్, రొమ్ము క్యాన్సర్ వంటి పరిస్థితుల ప్రమాదాన్ని తగ్గిస్తుందని తేలింది.పుదీనా ఆకు కషాయం మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది.పుదీనా నీటిని తాగితే నోటి దుర్వాసన పోగొడుతుంది.

# పుచ్చకాయ ముక్కను ఫ్రిడ్జిలో పెట్టి తింటున్నారా?



హెల్త్ న్యూస్,06 మార్చి (క్రాంతి న్యూస్ ):పుచ్చకాయ. ఈ పుచ్చకాయలు కాస్తంత పెద్దవిగా వుంటుంటాయి. వీటిని ఇంటికి తెచ్చుకుని సగం ముక్క కోసి మిగిలిన సగం ఫ్రిడ్జిలో పెట్టుకుని తర్వాత తిందాములే అనుకుంటారు. కానీ అలా పెడితే దానివల్ల పలు అనారోగ్య సమస్యలు రావచ్చుంటున్నారు నిపుణులు.

పుచ్చకాయను ఫ్రిడ్జిలో పెట్టడం వల్ల దానిలోని పోషక విలువలు తగ్గుతాయి.ఫ్రిడ్జిలో పెట్టిన చల్లని పుచ్చకాయను తినడం వల్ల జలుబు, దగ్గు వచ్చే అవకాశాలు చాలా ఎక్కువ.అదేవిధంగా థ్రోట్ ఇన్ఫెక్షన్, వదలని దగ్గు కూడా పట్టుకోవచ్చు.ఫ్రిడ్జిలో వుంచిన పుచ్చకాయ తింటే ఫుడ్ పాయిజన్ అయ్యే అవకాశం కూడా లేకపోలేదు ఇంకా పొట్ట సంబంధిత సమస్యలు, జీర్ణ సమస్యలు ఇబ్బంది పెట్టవచ్చు.చల్లని పుచ్చకాయలో వుండే బ్యాక్టీరియా పేగుకి హాని కలిగించవచ్చు.

# రక్తాన్ని పలుచగా చేసే ఆహారాలు ఇవి..

హెల్త్ న్యూస్,06 మార్చి (క్రాంతి న్యూస్):మన శరీరంలో జీర్ణాశయం జీర్ణం చేసే ఆహారాలలో ఉండే పోషకాలను రక్తం గ్రహించి శరీర భాగాలకు చేరవేస్తుంది. అలాగే ఊపిరితిత్తుల నుంచి ఆక్సిజన్‌ను రవాణా చేస్తుంది. రక్తం మనకు ఇంధనం లాంటిది. కానీ కొన్ని కారణాల వల్ల రక్త నాళాల్లో రక్తం గడ్డ కడుతుంది. దీర్ఘకాలంలో ఇలా జరిగితే గుండె పోటు వచ్చే ప్రమాదం ఉంటుంది. కనుక రక్త నాళాలను ఆరోగ్యంగా ఉంచుకోవాలి. అందుకు గాను రక్తాన్ని పలుచగా చేసే ఆహారాలను మనం తరచూ తినాలి. దీంతో రక్త నాళాల్లో రక్తం గడ్డకట్టకుండా చూసుకోవచ్చు. అయితే అందుకు ఏయే ఆహారాలు ఉపయోగపడతాయో ఇప్పుడు తెలుసుకుందాం. వీటిని తినడం వల్ల రక్తనాళాలు క్లియర్ అవడమే కాక గుండె ఆరోగ్యం కూడా మెరుగు పడుతుంది.



**చేపలు, పసుపు..**

వారంలో కనీసం 2 లేదా 3 సార్లు చేపలను తింటే గుండె పోటు వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. చేపల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఇన్ఫ్లామేటరీ సమ్మేళనాలుగా పనిచేస్తాయి. దీని వల్ల రక్తనాళాలు వాపులకు గురికాకుండా ఉంటాయి. దీంతో రక్తం పలుచబడుతుంది. బ్లడ్ క్లాట్స్ ఏర్పడకుండా నివారించవచ్చు. అలాగే పసుపును తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలి. పసుపులో కర్క్యుమిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది యాంటీ ప్లేట్‌లెట్ సమ్మేళనంగా పనిచేస్తుంది. దీని వల్ల రక్తం పలుచగా మారుతుంది. నాళాల్లో రక్తం గడ్డకట్టకుండా చూస్తుంది. దీని వల్ల గుండె పోటు నివారించబడుతుంది.

**అల్లం, వెల్లుల్లి..**

మనం అల్లాన్ని రోజూ వంటల్లో వేస్తుంటాం. అయితే అల్లం రసాన్ని రోజూ సేవించడం వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయి. ముఖ్యంగా అల్లంలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. అలాగే రక్తాన్ని పలుచగా చేసే గుణాలు కూడా అల్లానికి ఉంటాయి. కనుక అల్లాన్ని ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల గుండె పోటు రాకుండా చూసుకోవచ్చు. అలాగే రక్తాన్ని పలుచగా చేసి రక్త సరఫరాను మెరుగు పరిచే గుణాలు వెల్లుల్లిలో పుష్కలంగా ఉంటాయి. వెల్లుల్లిని రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలి. రోజూ ఉదయం పరగడుపునే 2 పచ్చి వెల్లుల్లి రెబ్బలను తింటుంటే మేలు జరుగుతుంఇ. వెల్లుల్లిలో అల్లిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. రక్తం పలుచగా అయ్యేలా చేస్తుంది. దీంతో బ్లడ్ క్లాట్స్ ఏర్పడకుండా నివారించవచ్చు.

**బెర్రీలు, డార్క్ చాకొలెట్లు..**

బెర్రీ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. బ్లూబెర్రీలు, చెర్రీలు, స్ట్రాబెర్రీలు, రాస్ప్‌బెర్రీలు ఈ కోవకు చెందుతాయి. వీటిల్లో ఉండే యాంటీ ప్లేట్‌లెట్ లక్షణాలు రక్తాన్ని పలుచగా చేసి రక్తం గడ్డకట్టకుండా చూస్తాయి. దీంతో గుండె పోటు రాకుండా నివారించబడుతుంది. అలాగే డార్క్ చాకొలెట్‌లను తింటున్నా ఫలితం ఉంటుంది. డార్క్ చాకొలెట్లలో ఫ్లేవనాయిడ్స్ అధికంగా ఉంటాయి. అందువల్ల వీటిని తింటే రక్తం పలుచగా మారుతుంది. రక్త నాళాల్లో రక్తం గడ్డకట్టకుండా ఉంటుంది. డార్క్ చాకొలెట్లను తింటే గుండె పోటు రాకుండా నివారించవచ్చు. అదేవిధంగా ఆలివ్ ఆయిల్‌ను కూడా ఆహారంలో భాగం చేసుకోవచ్చు. ఇందులో మోనో అన్‌శాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్లు, పాలిఫినాల్స్ అధికంగా ఉంటాయి. ఇవి రక్తాన్ని పలుచగా చేసి రక్త నాళాల్లో బ్లడ్ క్లాట్స్ ఏర్పడకుండా చూస్తాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇలా పలు ఆహారాలను తీసుకోవడం వల్ల గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

క్రాంతి
శుక్రవారం 07 మార్చి 2025

# క్రీడలు

epaper.krtvnews.com

## 25-30 పరుగులు చేస్తే చాలా?: రోహిత్‌పై టీమిండియా దిగ్గజం విమర్శలు

స్పోర్ట్స్ న్యూస్,06 మార్చి (క్రాంతి న్యూస్ ):టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ కు భారత క్రికెట్ దిగ్గజం సునిల్ గావస్కర్ కీలక సూచనలు చేశాడు. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ-2025 ఫైనల్లో దూకుడు వద్దని.. సంయమనంతో ఆడాలని సూచించాడు.



అదే విధంగా.. రోహిత్ బ్యాటింగ్ శైలిని సమర్థిస్తూ హెడ్‌కోచ్ గౌతం గంభీర్ చేసిన వ్యాఖ్యలతో తాను ఏకీభవించడం లేదని సన్నీ కుండబద్దలు కొట్టాడు. కాగా చాంపియన్స్ ట్రోఫీ ముగింపు దశకు చేరుకున్న విషయం తెలిసిందే.

తొలి సెమీస్‌లో ఆస్ట్రేలియాను టీమిండియా.. రెండో సెమీ ఫైనల్లో సౌతాఫ్రికాను న్యూజిలాండ్ ఓడించాయి. ఈ క్రమంలో దుబాయ్‌లో ఆదివారం నాటి టైటిల్ పోరులో టీమిండియా- న్యూజిలాండ్ అమీతుమీ తేల్చుకోనున్నాయి.

ఇదిలా ఉంటే.. ఈ వన్డే టోర్నమెంట్‌కు ఆతిథ్యం దేశం పాకిస్తాన్ అయినప్పటికీ భద్రతా కారణాల దృష్ట్యా భారత జట్టు తమ మ్యాచ్‌లన్నీ దుబాయ్‌లో ఆడుతోన్న విషయం తెలిసిందే.

ఒక్క ఫిఫ్టీ కూడా లేదు

గ్రూప్ దశలో భాగంగా బంగ్లాదేశ్, పాకిస్తాన్, న్యూజిలాండ్‌లను చిత్తు చేసిన భారత్.. సెమీస్‌లోనూ సత్తా చాటి అజేయంగా ఫైనల్లో అడుగుపెట్టింది. అంతాబాగానే ఉన్నా కెప్టెన్ రోహిత్ శర్మ నుంచి మాత్రం ఇంత వరకు స్థాయికి తగ్గ ప్రదర్శన రాలేదు. నాలుగు మ్యాచ్‌లలో అతడు చేసిన స్కోర్లు వరుసగా... 41(36 బంతుల్లో), 20(15 బంతుల్లో), 15(17 బంతుల్లో), 28(29 బంతుల్లో).

దూకుడుగా ఇన్నింగ్స్ ఆరంభిస్తున్న ఈ ఓపెనింగ్ బ్యాటర్ వాటిని భారీ స్కోర్లుగా మలచలేకపోతున్నాడు. దీంతో రోహిత్ శర్మ బ్యాటింగ్, భవిష్యత్‌పై విమర్శలు రాగా.. గంభీర్ అతడికి మద్దతుగా నిలిచాడు. అద్భుతమైన టెంపోతో ఆడుతున్న హిట్‌మ్యాన్ జట్టుకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాడని పేర్కొన్నాడు.

గంభీర్ వ్యాఖ్యలతో ఏకీభవించని గావస్కర్

ఈ నేపథ్యంలో సునిల్ గావస్కర్ స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. "కెప్టెన్‌గా అతడు జట్టును ప్రభావితం చేస్తున్నాడన్నది నిజమే. అయితే, బ్యాటర్‌గా 25-30 పరుగులు మాత్రమే చేస్తే తన ప్రదర్శన పట్ల అతడు సంతోషంగా ఉంటాడా? ఓ బ్యాటర్‌గా అదొక లోటే.

జట్టుపై నీ ఆట తీరుతో ప్రభావం చూపడం ఎంత ముఖ్యమో.. బ్యాటర్‌గా ఓ 25 ఓవర్ల పాటు క్రీజులో నిలబడితే మరింత గొప్పగా ప్రభావితం చేయవచ్చు. ఏడు, ఎనిమిది, తొమ్మిది ఓవర్లపాటే ఆడితే మజా ఏం ఉంటుంది?

వైవిధ్యభరిత షాట్లు ఆడటంలో దిట్ట.. కానీ

దూకుడుగా ఆడటం మంచిదే కావొచ్చు. కానీ.. కొన్నిసార్లు అది బెడిసికొట్టవచ్చు. నిజానికి రోహిత్ గనుక 25- 30 ఓవర్ల పాటు బ్యాటింగ్ చేస్తే.. టీమిండియా సగం ఇన్నింగ్స్ తర్వాత 180- 200 పరుగులకు చేరుకుంటుంది. ప్రత్యర్థి నుంచి మ్యాచ్‌ను లాగేసుకునే సత్తా రోహిత్‌కు ఉంది. అతడొక ప్రతిభావంతుడైన బ్యాటర్.

వైవిధ్యభరిత షాట్లు ఆడటంలో దిట్ట. అయితే, గత వన్డే వరల్డ్‌కప్ నుంచి రోహిత్ శైలి పూర్తిగా మారిపోయింది, దూకుడుగా ఆడేందుకు అతడు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నాడు. కొన్నిసార్లు ఈ విషయంలో విజయవంతమైనా.. కీలక మ్యాచ్‌లలో మాత్రం ఆచితూచి నిలకడగా ఆడటం మంచిది" అని న్యూజిలాండ్‌తో ఫైనల్‌కు ముందు గావస్కర్ రోహిత? శర్మకు సూచించాడు.

రోహిత్ శర్మ ప్రపంచ రికార్డు

ఇదిలా ఉంటే.. నాలుగు ఐసీసీ ఈవెంట్లలోనూ జట్టును ఫైనల్‌కు చేర్చిన తొలి కెప్టెన్‌గా రోహిత్ శర్మ ప్రపంచ రికార్డు సాధించాడు. వన్డే, టీ20 ప్రపంచకప్ టోర్నీలు.. అదే విధంగా వరల్డ్ టెస్టు చాంపియన్‌షిప్, తాజాగా చాంపియన్స్ ట్రోఫీలో భారత్‌ను ఫైనల్‌కు చేర్చడం ద్వారా ఈ ఘనత సాధించాడు.

## మాకు ఇక్కడ ఒరిగిందేంటి?



స్పోర్ట్స్ న్యూస్,06 మార్చి (క్రాంతి న్యూస్ ): ఒకే వేదికలో చాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌లన్నీ ఆడుతుండటంతో భారత జట్టు ప్రయోజనం పొందుతుందని ఆరోపిస్తున్న విమర్శకులకు టీమ్‌ఇండియా హెడ్‌కోచ్ గౌతం గంభీర్ ఘాటుగా కౌంటర్ ఇచ్చాడు. 'మాకు ఇక్కడ ప్రత్యేకంగా వచ్చిన ప్రయోజనం ఏంటి? మేం ఇక్కడ (దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో) మ్యాచ్‌లను ఆడుతున్నా ప్రాక్టీస్ చేసేది మాత్రం ఐసీసీ అకాడమీలోనే. ఇక్కడికి అక్కడికి పరిస్థితులు పూర్తి భిన్నంగా ఉంటాయి. ఇతరుల మాదిరిగానే మాక్కూడా దుబాయ్ తటస్థ వేదికే. ఈ టోర్నీకి ముందు చివరిసారి ఇక్కడ భారత్ మ్యాచ్‌లు ఎప్పుడు ఆడిందో కూడా నాకు గుర్తులేదు. కొంతమంది నిత్యం విమర్శలు చేయడమే పనిగా పెట్టుకుంటారు. ఎందుకంటే వాళ్లూ ఎదగాలి కదా!' అని అన్నాడు. ఈ టోర్నీలో తాము ఇప్పటిదాకా పర్ఫెక్ట్ గేమ్ ఆడలేదని, ఫైనల్‌లో అలాంటి ఆట చూస్తామన్న నమ్మకముందని గంభీర్ తెలిపాడు. మైదానంలో ఎంత నిర్దాక్షిణ్యంగా ఉంటామో ఆఫ్ ఫీల్డ్‌లో అంతే అణుకువగా ఉంటామని చెప్పాడు.

## వన్డేలకు గుడ్‌బై చెప్పిన బంగ్లాదేశ్ క్రికెటర్ ముష్ఫికర్ రహీమ్



స్పోర్ట్స్ న్యూస్,06 మార్చి (క్రాంతి న్యూస్ ): బంగ్లాదేశ్ సీనియర్ క్రికెటర్ ముష్ఫికర్ రహీమ్ వన్డేలకు రిటైర్మెంట్ ప్రకటించాడు. సోషల్ మీడియా అకౌంట్ ద్వారా బుధవారం రాత్రి తన నిర్ణయాన్ని వెల్లడించాడు. తాజాగా జరుగుతున్న చాంపియన్స్ ట్రోఫీలో 37 ఏళ్ల రహీమ్ ఆడాడు. అయితే ఆ జట్టు గ్రూప్ స్టేజ్‌లోనే నిష్క్రమించిన విషయం తెలిసిందే. వన్డేలకు రిటైర్మెంట్ ప్రకటిస్తున్నానని, దేవుడికి కృతజ్ఞత చెప్పుకుంటున్నానని, ప్రపంచ స్థాయిలో తమ జట్టు పాక్షికంగా రాణించిందని, కానీ ప్రతిసారి జట్టు కోసం వంద శాతం అంకితభావంతో ఆడినట్లు చెప్పాడు. ఫేస్‌బుక్ పేజీలో రహీమ్ ఈ విషయాన్ని చెప్పాడు.

2006లో వన్డేల్లో అరంగేట్రం చేశాడు రహీమ్. దాదాపు 20 ఏళ్లు ఆ జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. మొత్తం 274 వన్డేలు ఆడాడు. బంగ్లా తరపున అత్యధిక వన్డేలు ఆడిన క్రికెటర్‌గా ముష్ఫికర్ రహీమ్ నిలిచాడు. అతను వన్డేల్లో 36.42 సగటుతో 7795 రన్స్ చేశాడు. బంగ్లా బ్యాటర్ తమీమ్ ఇక్బాల్ ఒక్కడే రహీమ్ కన్నా ఎక్కువ పరుగులు చేశాడు. ముష్ఫికర్ తన కెరీర్‌లో 94 టెస్టులు, 102 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. టీ20ల నుంచి రహీమ్ రిటైర్మెంట్ ప్రకటించాడు. టెస్టుల్లో మాత్రం ఇంకా ఆడుతున్నాడు.

50 ఓవర్ ఫార్మాట్‌లో ముష్ఫికర్ రహీమ్ 9 సెంచరీలు, 49 హాఫ్ సెంచరీలు చేశాడు. గడిచిన కొన్ని వారాలు తన కెరీర్‌లో ఛాలెంజింగ్‌గా మారాయని, కానీ వాస్తవాన్ని గ్రహించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు రహీమ్ తెలిపాడు. బ్యాటర్‌గానే కాదు.. కీపర్‌గా కూడా రహీమ్‌కు ప్రత్యేక గుర్తింపు ఉన్నది. ముషికర్ తన వన్డే కెరీర్‌లో కీపర్‌గా 297 మందిని ఔట్ చేశాడు. ఆల్ టైం కీపర్ల లిస్టులో సంగక్కర, గిల్‌క్రిస్ట్, ధోనీ, బౌచర్ తర్వాత ముష్ఫికర్ నిలిచాడు

## రుత్విక - రోహన్ జోడీ శుభారంభం , ప్రిక్వార్టర్ ఫైనల్లో శ్రీకాంత్, ప్రణయ్



స్పోర్ట్స్ న్యూస్,06 మార్చి (క్రాంతి న్యూస్ ): ఓర్లియాన్స్ మాస్టర్స్ వరల్డ్ టూర్ సూపర్-300 బ్యాడ్మింటన్ టోర్నీ మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో తెలంగాణ అమ్మాయి గద్దె రుత్విక శివాని శుభారంభం చేసింది. బుధవారం జరిగిన తొలి రౌండ్‌లో రుత్విక శివాని-రోహన్ కపూర్ (భారత్) ద్వయం 20-22, 24-22, 21-16తో యె హాంగ్ వె-నికోల్ గొంజాలెజ్ చాన్ (చైనీస్ తైపీ) జోడీని ఓడించి ప్రిక్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లింది.

తొలి గేమ్ కోల్పోయిన రుత్విక-రోహన్ రెండో గేమ్‌లో రెండుసార్లు మ్యాచ్ పాయింట్లు కాపాడుకొని గట్టెక్కారు. నిర్ణాయక మూడో గేమ్‌లో ఆరంభంలోనే 5-1తో ఆధిక్యంలోకి వెళ్లిన రుత్విక-రోహన్ చివరివరకు ఈ ఆధిక్యాన్ని కాపాడుకొని విజయాన్ని ఖరారు చేసుకున్నారు.



పురుషుల సింగిల్స్ విభాగంలో భారత ప్లేయర్లు కిడాంబి శ్రీకాంత్, ప్రణయ్, ఆయుశ్ షెట్టి ప్రిక్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించగా... కిరణ్ జార్జి, ప్రియాన్షు రజావత్, సతీశ్ కుమార్ కరుణాకరన్ తొలి రౌండ్‌లో ఓడిపోయారు. శ్రీకాంత్ 21-19, 21-14తో కూ తకహాషి (జపాన్)పై, ప్రణయ్ 21-11, 20-22, 21-9తో జు వె వాంగ్ (చైనీస్ తైపీ)పై, ఆయుశ్ 21-17, 21-9తో ప్రపంచ మాజీ చాంపియన్ కీ యె లో (సింగపూర్)పై గెలిచారు.



కిరణ్ జార్జి 21-15, 16-21, 10-21తో జియా హెంగ్ జేసన్ (సింగపూర్) చేతిలో, ప్రియాన్షు 17-21, 7-21తో అలెక్స్ లేనియర్ (ఫ్రాన్స్) చేతిలో ఓటమి పాలయ్యారు. మహిళల సింగిల్స్ తొలి రౌండ్ మ్యాచ్‌ల్లో భారత ప్లేయర్లు ఉన్నతి హుడా 9-21, 15-21తో ప్రపంచ నంబర్‌వన్ ఆన్ సె యంగ్ (దక్షిణ కొరియా) చేతిలో... ఇషారాణి బారువా 13-21, 13-21తో అసుక తకహాషి (జపాన్) చేతిలో ఓడిపోయారు.







## 'రాబిన్‌హుడ్'లో డేవిడ్ వార్నర్.. రెమ్యునరేషన్ ఎంతంటే?

మూవీ న్యూస్,06 మార్చి (క్రాంతి న్యూస్ ): ఆస్ట్రేలియా స్టార్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ లో ఓ మంచి నటుడు ఉన్నాడు. యాక్టింగ్ అంటే అతనికి పిచ్చి. లాక్‌డౌన్ సమయంలో ఎన్నో టిక్‌టాక్ వీడియోలు చేసి అలరించాడు. అల్లు అర్జున్, ప్రభాస్, మహేశ్‌బాబుతో పాటు పలువురు టాలీవుడ్ హీరోల పాటలకు స్టెప్పులేస్తూ దక్షిణాది సినీ ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. ఇక ఇప్పుడు ఏకంగా ఓ తెలుగు సినిమాలో కీలక పాత్ర పోషిస్తున్నాడు. నితిన్, శ్రీలీల జంటగా వెంకీ కుడుముల దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'రాబిన్‌హుడ్' . మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో డేవిడ్ వార్నర్ కీలక పాత్ర పోషించాడట. ఈ విషయాన్ని ఇన్నాళ్లు గోప్యంగా ఉంచిన మేకర్స్.. తాజాగా ఓ ఈవెంట్‌లో ఈ విషయాన్ని వెల్లడించారు.

డేవిడ్ వార్నర్ టాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నారనే విషయం తెలియగానే..అటు క్రికెట్ అభిమానులతో పాటు ఇటు సినీ లవర్స్ కూడా 'రాబిన్‌హుడ్'లో ఆయన పాత్ర ఎలా ఉంటుంది? అసలు ఆ పాత్రలో నటించడానికి వార్నర్ ఎంత తీసుకున్నాడు? అనే విషయాలపై ఆరా తీస్తున్నారు. టాలీవుడ్ వర్గాల్లో ప్రచారం అవుతున్న సమాచారం ప్రకారం.. వార్నర్‌కి రూ.50 లక్షలను రెమ్యునరేషన్‌గా అందించారట నిర్మాతలు. అయితే వార్నర్ మాత్రం రెమ్యునరేషన్ విషయంలో ఎలాంటి డిమాండ్ చేయలేదట . సరదా కోసమే ఆ పాత్రను చేస్తానని అంగీకరించాట. కానీ నిర్మాతలే ఆయనకు ఉన్న క్రేజీని దృష్టిలో పెట్టుకొని చిన్న పాత్రలో నటించినా.. భారీ మొత్తంలో రెమ్యునరేషన్ అందించారట.

## 'జిగ్రా' డిజాస్టర్‌పై స్పందించిన నటి అలియా భట్



మూవీ న్యూస్,06 మార్చి (క్రాంతి న్యూస్ ): స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ సినిమాతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది నటి అలియా భట్ . కరణ జోహార్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాతో అలియాకు మంచి మార్కులు పడ్డాయి. అనంతరం హైవే అంటూ ప్రయోగాత్మక చిత్రంలో నటించి ప్రశంసలు అందుకోవడమే కాకుండా అవార్డులు కూడా అందుకుంది. ఆ తర్వాత 2 స్టేట్స్, ఉడ్తా పంజాబ్, గల్లీ బాయ్ చిత్రాల్లో తన నటనతో మెప్పించింది. ఇక సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వంలో వచ్చిన గంగూబాయ్ కతియావాడీ సినిమాకు గాను నేషనల్ అవార్డు అందుకుంది ఈ భామ. అయితే తాజాగా అలియా లీడ్ రోల్‌లో వచ్చిన చిత్రం 'జిగ్రా' . ఈ సినిమాకు వసన్ బాల దర్శకత్వం వహించగా.. ధర్మ ప్రోడక్షన్స్ బ్యానర్‌పై కరణ్ జోహార్, అపూర్వ మెహతా, అలియా భట్, షాహీన్ భట్ & సోమెన్ మిశ్రా సంయుక్తంగా నిర్మించారు. బ్రదర్, సిస్టర్ సెంటిమెంట్‌తో వచ్చిన ఈ సినిమాలో అలియా భట్ అక్కగా నటించగా.. వేదాంగ్ రైనా తమ్ముడి పాత్రలో నటించాడు. టాలీవుడ్ నటుడు రాహుల్ రవీంద్రన్ కీలక పాత్రలో మెరిశాడు. దసరా కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ అందుకుంది. అయితే జిగ్రా ఫ్లాప్‌పై తొలిసారి స్పందించింది అలియా.అలియా మాట్లాడుతూ.. 'జిగ్రా' ఫ్లాప్ అయినప్పటికీ తనకు ఒక ముఖ్యమైన అనుభవంగా నిలిచిందని అలియా పేర్కొంది. ప్రతి సినిమా ఒక పాఠం. 'జిగ్రా' నాకు చాలా దగ్గరైన ప్రాజెక్ట్, మరియు దాని ఫలితం ఆశించిన విధంగా లేకపోయినా, దాని ద్వారా నేను చాలా నేర్చుకున్నాను. ఈ సినిమా నన్ను మరింత దృఢంగా చేయడంతో పాటు ధైర్యాన్ని ఇచ్చింది. ఈ సినిమా నాకు భవిష్యత్తులో మరిన్ని విభిన్నమైన పాత్రలను పోషించేందుకు ప్రేరణగా నిలిచిందని అలియా తెలిపింది.




## దయచేసి అలా పిలవొద్దు

మూవీ న్యూస్,06 మార్చి (క్రాంతి న్యూస్ ):'మీ ప్రేమ నాకు చెప్పలేనంత సంతోషాన్నిస్తుంది. ఈ ఆనందం కలకాలం ఉండాలని కోరుకుంటున్నా. మీరు ప్రేమతో నన్ను 'లేడీ సూపర్‌స్టార్' అని పిలుస్తున్నారు. అలా పిలవడం సంతోషాన్ని, ఆనందాన్ని ఇస్తున్నప్పటికీ ఎందుకో కంఫర్ట్‌గా ఉండలేకపోతున్నా. అందుకే.. దయచేసి నన్ను 'లేడీ సూపర్‌స్టార్' అని పిలవొద్దు. నయనతార అని పిలవండి చాలు' అంటూ బహిరంగ లేఖ రాశారు అగ్ర నటి నయనతార. ఇటీవల ధనుష్‌తో గొడవ, కోర్టు కేసుల నేపథ్యంలో నయనతార వార్తల్లో నిలిచారు. ఈ నేపథ్యంలో ఆమె నుంచి ఈ లేఖ రావడం చర్చనీయాంశమైంది.

ఇంకా ఆ లేఖలోకి వెళితే.. 'నయనతార అనే పేరు నా మనసుకు చాలా దగ్గరగా ఉంటుంది. అదే నేనెవరో నాకు చెబుతుంటుంది. బిరుదులు, పొగడ్తలు, ప్రశంసలు వెలకట్టలేనివే.. కాదనను. కానీ కొన్ని సార్లు అవి మనల్ని కంఫర్ట్‌గా ఉండనివ్వవ్. మీ అభిమానం ఉంటే చాలు. సినిమా మనందర్నీ ఒకటిగా ఉంచుతుంది. నయనతార మాత్రం ఎప్పటికీ నయనతారే.' అని పేర్కొన్నారు నయన్. గతంలో హీరో అజిత్ కూడా తనను 'తల' అని పిలవొద్దని ఇలాగే స్టేట్మెంట్ ఇచ్చారు. కమల్‌హాసన్ కూడా అభిమానులకు తనను 'ఉళగనాయగన్' అని పిలవొద్దని చెప్పారు. ఇప్పుడు వారి క్లబ్‌లోకి నయనతార కూడా చేరారు.

## 'డాన్ 3' నుంచి తప్పుకున్న కియారా.!



మూవీ న్యూస్,06 మార్చి (క్రాంతి న్యూస్ ): బాలీవుడ్ నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌లలో డాన్ 3 ఒకటి. యాక్షన్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ సినిమాకు ఫర్హాన్ అక్తర్ దర్శకత్వం వహించబోతుండగా.. రణవీర్ సింగ్ డాన్ పాత్రలో నటించబోతున్నాడు. ఈ సినిమా 'డాన్' ఫ్రాంచైజీలో మూడవ భాగం, ఇంతకుముందు షారుఖ్ ఖాన్ నటించిన 'డాన్' (2006), 'డాన్ 2' (2011) చిత్రాలకు కొనసాగింపుగా ఈ చిత్రం రాబోతుంది. అయితే ఈ సినిమాలో కథానాయికగా కియారా అద్వానీని చిత్రయూనిట్ ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఈ ప్రాజెక్ట్ నుంచి కియారా తప్పుకున్నట్లు బాలీవుడ్ సినీ వర్గాల సమాచారం.కియారా తల్లి కాబోతున్నట్లు ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. నటుడు సిద్ధార్థ్ మల్హోత్రాతో 2023లో కియారాకు వివాహం కాగా.. తాజాగా తాము పేరెంట్స్ కాబోతున్నట్లు ఈ జంట ప్రకటించింది. ప్రెగ్నెన్సీ కారణంగానే ఈ ప్రాజెక్ట్ నుంచి కియారా తప్పుకున్నట్లు తెలిసింది. దీంతో డాన్ 3లో కొత్త హీరోయిన్ కోసం మళ్లీ వెతకడం మొదలుపెట్టారు చిత్రనిర్మాతలు. మరోవైపు డాన్ 3ని వదులుకున్న కియారా తన ఇతర ప్రాజెక్టులైన వార్ 2(హృతిక్ రోషన్, జూనియర్ ఎన్టీఆర్), టాక్సిక్(కేజీఎఫ్ యష్) చిత్రాల షూటింగ్‌ను పూర్తి చేసే పనిలో ఉంది. ఈ సినిమాల అనంతరం పూర్తిగా విరామం తీసుకుని అమ్మతనాన్ని ఆస్వాదించాలని చూస్తున్నట్లు సమాచారం.

## ధనుష్ దర్శకత్వంలో అజిత్ సినిమా?

మూవీ న్యూస్,06 మార్చి (క్రాంతి న్యూస్ ):ధనుష్ ఓవైపు హీరోగా వరుస సినిమాలు చేస్తూనే.. మరోవైపు దర్శకుడిగానూ సినీప్రియుల్ని అలరించే ప్రయత్నం చేస్తున్నారు. ఇటీవల ఆయన దర్శకత్వం నుంచి వచ్చిన 'రాయన్', 'జాబిలమ్మ నీకు అంత కోపమా' సినిమాలు మంచి ఆదరణ దక్కించుకున్నాయి. అలాగే త్వరలో తన దర్శకత్వం నుంచి 'ఇడ్లి కదై' అనే మరో చిత్రం థియేటర్లలోకి రానుంది. అయితే దాని తర్వాత ఆయన దర్శకత్వంలో ఓ క్రేజీ ప్రాజెక్ట్ పట్టాలెక్కనున్నట్లు కోలీవుడ్ వర్గాల్లో వార్తలు వినిపిస్తున్నాయి. అజిత్ హీరోగా ధనుష్ స్వీయ దర్శకత్వంలో ఓ సినిమా నిర్మించనున్నారన్నది వాటి సారాంశం. అయితే దీనిపై ఇప్పటికైతే పూర్తిస్థాయి స్పష్టత లేకున్నా.. ఈ కాంబో నెట్టింట అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. ఒకవేళ ఇదే గనుక కార్యరూపం దాల్చితే కోలీవుడ్‌లో ఓ క్రేజీగా కాంబోగా నిలిచిపోయే అవకాశముంది. ప్రస్తుతం అజిత్ నటించిన 'గుడ్ బ్యాడ్ అగ్లీ' విడుదలకు సిద్ధమవుతోంది. ఇది వచ్చే నెల 10న ప్రేక్షకుల ముందుకు రానుంది.





Printed, Published and owned by ---------------------, Printed at ---------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com